# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 230 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 230 10-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## నెల్లూరు జిల్లాలో నేడు
# చంద్రబాబు పర్యటన

**విశ్వ సముద్ర ఎథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్ ప్రారంభోత్సవం**

**స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌కు సీఎం శ్రీకారం**

అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు నెల్లూరు జిల్లాలో



- తరువాయి 2లో..

## ఏపీలో ఐఎఎస్‌ల బదిలీ




అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 31 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పౌరసరఫరాలశాఖ వైస్ ఛైర్మన్‌గా ఎస్.ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పి. రంజిత్‌బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సీఎండీగా అరుణ్‌బాబు, వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సామున్, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా చక్రధర్‌బాబు, ఏపీపీఎస్సీ సెక్రెటరీగా రవి సుభాష్, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీగా శివశంకర్ లోతేటి, నియమితులయ్యారు.

## ఇచ్చిన మాట ప్రకారమే.. 2026 జనవరిలో
# డీఎస్సీ నోటిఫికేషన్

- నవంబర్‌లో టెట్, మార్చిలో డిఎస్సీ!
- డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కండి
- 11 జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణ
- విద్యాప్రమాణాలపై అధ్యయనానికి బెస్ట్ టీచర్లను సింగపూర్ పంపిస్తాం
- పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్యపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రతిఏటా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ ఏడాది నవంబర్ చివరివారంలో టెట్, 2026 జనవరి లో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ నిర్వహించి, టీచర్ పోస్టులను భర్తీ చెయ్యాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్

- తరువాయి 2లో..

## బిసి రిజర్వేషన్ల అమలుపై
# హైకోర్టు స్టే

**తెలంగాణ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ నిలిపివేత**

**నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**

హైదరాబాద్ అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




హైకోర్టు ఆదేశాలతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జిఒ నంబర్ 9 అమలుపై హైకోర్టు స్టే విధించింది. ఈ మేరకు న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు

- తరువాయి 2లో..

## మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు
# మాస్టర్ ప్లాన్

- రైతుసేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించండి
- భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు
- రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీకరించండి
- రైతుకు ధర దక్కాలి... వినియోగదారునికి ధర తగ్గాలి
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు





అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో ఉన్న 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్ పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 11వ తేదీన ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపై కూడా సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రైతులకు లాభం రావాలి... వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో

- తరువాయి 2లో..

# నేడు ఏపీ కేబినెట్ భేటీ



అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రేపు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రేపు ఉదయం 10.30 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఏపీకి విదేశీ పెట్టబుడలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. రేపటి కేబినెట్ లో మొత్తంగా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందని పాలక వర్గాలు అంచనా వేస్తున్నాయి. అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్ భవన్ నిర్మాణానికి ఆమోదముద్ర వేయనున్నారు. కృష్ణా నది ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం

- తరువాయి 2లో..

## సాహిత్యరంగంలో హంగేరియన్ రచయితకు నోబెల్ పురస్కారం



స్టాక్‌హెూం : సాహిత్యరంగంలో ఈ ఏడాదికి గాను నోబెల్ బహుమతి హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నాహెూర్కైని వరించింది. గత మూడు రోజులుగా వరుసగా వివిధ రంగాల్లో బహుమతులను ప్రకటిస్తున్న రాయల్‌స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ గురువారం సాహిత్యరంగంలో బహుమతిని ప్రకటించింది. గతేడాది సాహిత్య రంగంలో నోబెల్ బహుమతి దక్షిణ కొరియా రచయిత హాంగ్ కాంగ్‌ను వరించిన సంగతి తెలిసిందే.

## బాణాసంచా పేలుడు ఘటనపై
# దర్యాప్తుకు ఉన్నతస్థాయి కమిటీ

అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



కొమరిపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో బుధవారం జరిగిన అగ్నిప్రమాద ఘటనపై విచారణకు ఎపి ప్రభుత్వం గురువారం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. మునిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ నేతృత్వంలో కమిటీని ప్రకటించింది. దర్యాప్తు కమిటీ సభ్యుడిగా ఐజీ రవికఅష్ణను నియమించింది. కమిటీకి సహకరించాలని కోనసీమ కలెక్టర్, ఎస్పీకి ఆదేశాలు జారీ చేసింది. వారంరోజుల్లోపు దర్యాప్తు నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. పేలుడుకు గల కారణాలు, బాధ్యులను దర్యాప్తు చేయాలని ఆదేశించింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు సిఫార్సు చేయాలని సూచించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆరుగురు సజీవదహనమవగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

## నేటి నుంచి ఏపీలో
# ఎన్టీఆర్ వైద్యసేవలు నిలిపివేత

అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు ఈ నెల 10వ తేదీ నుంచి బంద్ కానున్నాయి. నెట్వర్క్ ఆసుపత్రులకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి బకాయిలు చెల్లించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ (ఆషా) తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆసుపత్రులకు రూ.2,700 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, అందుకే ఈ సేవలను నిలిపివేస్తున్నామని వారు ప్రకటించారు.

## అధికారంలో ఉన్నా, లేకున్నా
# స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్

**విశాఖ ఉక్కు కార్మికులతో మాజీ సీఎం జగన్ భేటీ**

**ప్రైవేటీకరణను అడ్డుకుంటామని స్పష్టమైన హామీ**

**తమ పోరాటానికి మద్దతివ్వాలని జగన్‌ను కోరిన కార్మిక సంఘాలు**

విశాఖపట్నం, అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో తమ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్మికుల పక్షానే నిలబడతామని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. కర్మాగారం

- తరువాయి 2లో..

## మూడు నెలల్లో మత్స్యకారులు
# సమస్యల పరిష్కారానికి కృషి

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**






కాకినాడ, అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర పరిశీలన జరిపి మూడు నెలల్లో పుష్కరించడానికి కృషి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. గురువారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉప్పాడ మత్స్యకారులతో మాట-మంతి కార్యక్రమాన్ని నిర్వహించి మత్స్యకార గ్రామాల పెద్దలు, యువత, మహిళలు, స్వచ్ఛంధ సంస్థలతో ముఖాముఖి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తొలుత సముద్ర వేటలో ప్రమాదవశాన మరణించిన 18 మంది మత్స్యకారులకు కుటుంబాలకు గ్రూప్ ఏక్సిడెంట్ ఇన్సూరెన్స్ క్రింద తొలివిడతగా ఒక్కరికికీ 5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 90 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తాల చెక్కులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపిణీ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మత్స్యకారుల సమస్యలను సావధానంగా ఆలకించి పరిష్కారంపై రాష్ట్ర, జిల్లా అధికారులతో చర్చించారు. ఉప్పాడ తీరంలో పరిశ్రమల వ్యర్థాలు సముద్ర జలాల్లో కలుస్తున్న అంశంపై

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# కీలకంగా బీహార్ ఎన్నికలు

ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకంగా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలను ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను మంగళవారం ఆదేశించింది. తుది జాబితాలో తొలగింపునకు గురైన వారి అప్పీల్ హక్కుతో పాటు, ముసాయిదా జాబితాతో పోలిస్తే కొత్తగా ఓటు హక్కు పొందిన లక్షలాది మంది గుర్తింపునకు సంబంధించి కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం ఎన్నో ప్రశ్నలు వేసింది. ఓటర్ల జాబితాను పారదర్శకంగా ఉంచాలని ఇసికి సూచించింది.

తుది జాబితా ప్రకారం 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అధికారిక లెక్కల ప్రకారమే బీహార్‌లో వయోజన జనాభా ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 8.22 కోట్లు! దీనిని పరిగణలోకి తీసుకుంటే బీహార్ జనాభాలో పది శాతం మంది ఓటు హక్కు కోల్పోయారు. దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక రాష్ట్రంలో ఇంతమంది ఓటుహక్కు కోల్పోవడం ఒక రికార్డు! అంతేకాదు, ముసాయిదా జాబితాలో ఓటు హక్కు కోల్పోయిన వారిలో 25 శాతం, తుది జాబితాలో ఓటు హక్కు కోల్పోయిన వారిలో 34 శాతం మంది ముస్లింలే! మొత్తం మీద ఆరు లక్షల మంది ముస్లింలు ఓటర్ల జాబితా నుండి తొలగింపునకు గురైనట్లు వార్తలు వస్తున్నాయి. దీని లక్ష్యం ఏమిటో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మహిళల ఓట్లు కూడా పెద్ద సంఖ్యలో గల్లంతైనట్లు చెబుతున్నారు. ముసాయిదాతో పోలిస్తే తుది జాబితాలో కొత్తగా ఓటర్ల జాబితాలో స్థానం పొందిన వాటిలో లక్షల సంఖ్యలో నకిలీ పేర్లు ఉన్నాయన్న అంశం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టు పరిశీలనలో ఉంది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌కు తాజాగా చేసిన ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అయితే, ఇప్పటికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిన ఇసి వాటిని ఏమాత్రం పాటిస్తుందో వేచి చూడాల్సిందే!

మరోవైపు ఎన్‌డిఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితీష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. దీనిని దృష్టిలో ఉంచుకునే దళితులు, మైనార్టీల ఓటు హక్కును గండికొట్టే ప్రతి ప్రయత్నాన్ని చివరి వరకు అడ్డుకోవాల్సి ఉంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! ఈ తరహా కృషి దేశ లౌకిక పునాదిని కాపాడే ప్రజా ఓటుకు దారితీస్తుంది. అదే జరిగితే మరోసారి దేశానికి దిశా నిర్దేశం చేసిన ఘనత బీహార్‌కు దక్కుతుంది.

## నెల్లూరు జిల్లాలో నేడు చంద్రబాబు పర్యటన

పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లనున్న సీఎం నెల్లూరు చేరుకోనున్నారు. నెల్లూరు అర్బన్ లోని మైపాడు గేట్ వద్ద చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 30 కంటైనర్లతో సిద్ధం చేసిన 120 షాప్ లను సీఎం పరిశీలించనున్నారు. అనంతరం వెంకటాచలం మండలం, ఎడగాలి గ్రామానికి చేరుకుని అక్కడ నిర్మించిన నంద గోకులం లైఫ్ స్కూల్‌ను సీఎం ప్రారంభిస్తారు. అక్కడి విద్యార్దులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టులు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్

శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని అన్నారు. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలుచేయాలని సూచించారు. 2026 జనవరి లో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించి 423 విన్నపాలు తమ దృష్టికి రాగా, ఇప్పటికే 200 పరిష్కరించాం. మిగిలిన విన్నపాలు విధానపరమైన, ఆర్థికపరమైన అంశాలకు సంబంధించినవని అధికారులు తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు విధివిధానాలు రూపొందించాలని అన్నారు. పదోతరగతి విద్యార్థులకు డిసెంబర్ కల్లా సిలబస్ పూర్తిచేసి, ఆ తర్వాత 100 రోజుల ప్రణాళిక ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. 1నుంచి 5వతగరతి వరకు పాఠ్యప్రణాళిక సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన 11 జవహర్ నవోదయ విద్యాలయాలకు సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించేందుకు కార్యాచణ సిద్ధం చేయాలని కోరారు. నవంబర్ 26వతేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఆరోజున నిర్వహించనున్న స్టూడెంట్ అసెంబ్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ తోపాటు తాను కూడా హాజరవుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకు పంపించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద అందించాల్సిన స్టూడెంట్ కిట్స్ పై సమావేశంలో చర్చించారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి కడప స్మార్ట్ కిచెన్ మోడల్ ను రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో అమలుచేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైస్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్ లు, ఇతర కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. అమరావతిలో రూ.100 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి సంబంధించి డిజైన్ కోసం హ్యాకథాన్ నిర్వహించి, బెస్ట్ మోడల్ ను ఎంపిచేయాలని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల్లో లైబ్రరీల ఆధునీకరణకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల నుంచి రావాల్సిన లైబ్రరీ సెస్సును రాబట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూలుకు అనుగుణంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. మెరుగైన ఫలితాలను రాబట్టేందుకు వందరోజుల ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ లను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. త్వరలో ప్రారంభించబోయే కలలకు రెక్కలు పథకం విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, పబ్లిక్ లైబ్రరీస్ డైరక్టర్ కృష్ణమోహన్, గ్రంథాలయ మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు స్టే

వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాల దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పైనా హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోనుంది. జిఓ నంబర్ 9ను సవాలు చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేష్ దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జిఎం మొహియుద్దీన్‌లతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం రెండోరోజు విచారణ జరిపింది. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీ, ప్రొ.రవివర్మ వాదనలు వినిపించారు. బిసి కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని, స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందన్నారు. రాష్ట్రంలో బిసి జనాభా 57.6 శాతం ఉన్నట్లు తేలిందని తెలిపారు. వారికి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు కోర్టుకు వివరించారు. రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50 శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కె వివేక్ రెడ్డి, మయూర్ రెడ్డి, జె ప్రభాకర్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పులు, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని, మహారాష్ట్రలో రిజర్వేషన్లు 50 శాతానికి పెంచినప్పుడు సుప్రీంకోర్టు తప్పుబట్టిందని వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌పై స్టే విధిస్తూ, ఎన్నికల నోటిఫికేషన్ నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక ఎన్నికల విషయంలో న్యాయస్థానం ఉత్తర్వులను అమలు చేస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాలకు మాస్టర్‌ప్లాన్

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవల కాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్ లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంత వరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానం చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీని ద్వారా నిధుల సమీకరణ చేపట్టి... వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి." అని సీఎం ఆదేశించారు.

### ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన

"రైతు సేవా కేంద్రాలను పునర్ వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని.. ఆదాయం వస్తుందని రసాయన ఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతో పాటు వ్యాధులు వస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి... దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతో పాటు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి." అని సీఎం అన్నారు.

### రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక

"రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలకు సరఫరా చేశామని అధికారులు చెప్పారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రబీ సాగు కోసం భూసార పరీక్షలు చేసి... ఆ డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాల వారీగా, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేయాలి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. యూరియా ఎవరు తీసుకున్నారనే విషయాన్ని పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. యూరియాను డైవర్ట్ చేసిన ఉదంతాలు ఇటీవల కాలంలో చూశాం. ఆధార్ ఆథంటికేషన్ చేసి ఎరువుల సరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నుల మేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి." అని చంద్రబాబు చెప్పారు.

### ధన-ధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం

"హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెడ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీని కోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరం ఉంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధన-ధాన్య కృషీ యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి.. రైతులకు ఎంత వరకు లబ్ది చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీ కంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం... ఏపీ కంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీ మీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో అగ్రిటెక్ పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండే చోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ -సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీ-ఓరియంటేషన్ జరగాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.

### ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సాహం

"ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంత వరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. ఆయా పంటలకు ధరలు తగ్గకుండా ప్రణాళికలు చేసుకోవాలి. టేబుల్ వెరైటీతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పంపితే అసలు ధరలు పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉండదు. స్థానిక అవసరాలు, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఎంతమేర పంపించాలన్న దానిపై ముందస్తు ప్రణాళికలు ఉండాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్ద ఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్లుతో పాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి. వ్యవసాయ రంగంలో అనుబంధ ఉత్పత్తులుగా వచ్చే పుట్టగొడుగుల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. సర్క్యులర్ ఎకానమీలోకి పుట్ట గొడుగుల సాగును తీసుకురావాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతం తయారు చేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ఆవు పేడను దుబాయ్ దేశంలో ఖర్జూరపంటకు ఎరువుగా వినియోగిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పకృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### జీలుగ, పట్టు ఉత్పత్తులను పరిశీలించిన సీఎం

ఈ సమీక్ష సమావేశంలో జీలుగు ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో తయారు చేసిన జీలుగు బెల్లాన్ని ముఖ్యమంత్రి రుచి చూశారు. అరకు కాఫీ తరహాలోనే జీలుగు ఉత్పత్తులను ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారు. అటవీ ప్రాంతంలో వెదురు ఉత్పత్తుల విషయంలో దృష్టి సారించాలన్నారు. గిరిజన రైతులకు ఎక్కువ ఆదాయం లభించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించిన మద్దతు ధరలు ప్రకటిస్తూ ముఖ్యమంత్రి పోస్టర్ రిలీజ్ చేశారు. నాణ్యమైన పట్టుగూళ్లతో తయారు చేసిన ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన వస్త్రాలను, బొకేలను రాష్ట్రానికి వచ్చిన అతిథులకు అందించే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన బోకేను మంత్రి అచ్చెన్నాయుడు అందించి.. మల్బరీ పట్టు వస్త్రాన్ని సీఎం చంద్రబాబుకు బహుకరించారు.

## నేడు ఏపీ కేబినెట్ భేటీ

నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ అమోదం తెలపనుంది. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం తెలపనున్నారు. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది.

## అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్

ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గురువారం నర్సీపట్నం, విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన ఉక్కు పరిశ్రమ ఉద్యోగులకు జగన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు జగన్‌ను కలిసి, తమ ఆందోళనలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికలకు ముందు ఉక్కు కర్మాగారాన్ని కాపాడతామని వాగ్దానం చేసిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పూర్తిగా విస్మరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని కార్మికులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు వైసీపీ వర్గాలు వెల్లడించాయి. కర్మాగారం మనుగడ కోసం తాము చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు జగన్‌ను అభ్యర్థించారు. కార్మికుల విజ్ఞప్తిపై జగన్ సానుకూలంగా స్పందించారు. "అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే మా వైఖరిలో మార్పు లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడమే మనందరి ఉమ్మడి లక్ష్యం. మీ పోరాటంలో వైసీపీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది" అని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ పోరాటంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వం ముందు మూడు కీలక డిమాండ్లను ఉంచారు. కేంద్ర ప్రభుత్వంపై రాజకీయంగా ఒత్తిడి తీసుకొచ్చి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకునేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా క్యాప్టివ్ గనులను కేటాయించాలని, తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని కోరారు. కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (%బూూ×బూ%)లో విలీనం చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉద్యోగాల నుంచి తొలగించిన కార్మికులందరినీ బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూడా వారు తమ డిమాండ్లలో పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మూడు నెలల్లో మత్స్యకారులు సమస్యల పరిష్కారానికి కృషి

ఎన్విరాన్మెంటల్ ఆడిట్ చేయిస్తామన్నారు. ఈ లోగా మూడు రోజుల్లోపు కాలుష్య స్థాయిపై ప్రాథమిక నివేదిక అందజేయాలని రాష్ట్ర పిసిబి మెంబర్-సెక్రటరీని కోరారు. రెండు,మూడు రోజుల్లో మరో మారు వచ్చి సముద్రంలో వ్యర్థాలను వదులుతున్న ప్రదేశాలలో కాలుష్య పరిస్థితిని పరిశీలిస్తానన్నారు. నిర్మాణంలో ఉన్న హార్బరు డిజైన్ లోపాలపై ఐఐటి చెన్నై నిపుణల కమిటీ నివేదక ప్రకారం మత్స్యకార బోట్లకు ముప్పు లేకుండా డిజైన్ కరెక్షన్ చేయిస్తామన్నారు. రాష్ట్ర, దేశాభివద్ధికి పరిశ్రమలు కూడా అవసరమేనని, అయితే ప్రజల జీవనోపాధికి విఘాతం, లోటు లేకుండా సమతౌల్యం పాటిస్తూ ముందుకు సాగాల్సి ఉందన్నారు. సాంప్రదాయ వత్తులను కాపాడుతూనే మత్స్యకార యువతకు స్కిల్ డవలెప్మెంట్ ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉప్పాడ బోట్ల లాండింగ్ అంశంలో అంతర్వేది, మచిలీపట్నం ప్రాంత మత్స్యకారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఓఎన్జీసి తరహాలో పరిహారం అందించే అంశం పరిశ్రమలు, మత్స్య, కాలుష్య నియంత్రణ తదితర శాఖలతో ముడివడిన మల్టీ డిపార్టమెంటల్ అంశమని ఆయా శాఖలను సమన్వయపరచి నిర్ణయించాల్సి ఉందన్నారు. అలల కోత నుండి ఉప్పాడ తీరరక్షణకు అవసరమైన సుమారు 320 కోట్లు నిధులు కేంద్ర హౌం శాఖ నుండి విడుదల కావాల్సి ఉందని, ఇందుకు తాను స్వయంగా డిల్లీ వెళ్లి హౌం మంత్రి అమిత్ షా ను కలుస్తాని, వచ్చే రెండు, మూడు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తి చేసేలా కషి చేస్తానని ఉపముఖ్యమంత్రి తెలిపారు. నాలుగైదేళ్లుగా సమస్యలతో సతమతమౌతున్నా అప్పుడు గళం విప్పని మత్స్యకారులు ఇపుడు ఆందోళనకు దిగడం శోచనీయమన్నారు. మత్స్యకారుల సమస్యలకు కూటమి ప్రభుత్వం అంకితభావంతో చేస్తున్న కషిని గుర్తించాలని కోరారు. మాట-మంతి కార్యక్రమంలో ప్రస్తావించిన సమస్యలను వచ్చే మూడు నెలలలోపు పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, అందుకు సహకరించాలని ఉపముఖ్యమంత్రి మత్స్యకార ప్రతినిధులను కోరారు.

# ఎస్సీ,ఎస్టి అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎస్సీ,ఎస్టి అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.అదే విధంగా ఎస్సీ,ఎస్టి అత్యాచార నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిచేందుకు ప్రతి నెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని,మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ఇందుకు సంబంధించి నమోదైన కేసులు,బాధితులకు అందిస్తున్న పరిహారం తదితర అంశాలను సమీక్షించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు,మందుల పంపిణీ, ఆసుపత్రిల్లో పరిశుభ్రత,ఆసుపత్రిల్లో రోగ నిర్ధారణ సేవలు,ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన,ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపు,పెన్షన్ల రీ అసెస్మెంట్,పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఎస్సిఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లించేందుకు 31.54 కోట్ల రూ.లు.విడుదల చేయగా 27.47కోట్ల రూ.లు చెల్లించారని మిగతా నిధులను కూడా సకాలంలో చెల్లించాలని కలక్టర్లను ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల త్రీటైర్ స్ట్రక్చర్ లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఎంపిడిఓ,మున్సిపల్ కమిషనర్ కార్యాలయల్లో ప్రత్యేకంగా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కూర్చునేందుకు వీలుగా తగిన స్థలం ఏర్పాటు చేయాలని సిఎస్ కలక్టర్లను అదేశించారు.పియం ఆదర్శ్ గ్రామ యోజనకు సంబంధించి మొత్తం 1174 గ్రామాలు ఎంపిక కాగా ఇప్పటికే 1017 గ్రామాలకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయగా మిగతా 157 గ్రామాలకు కూడా త్వరగా సిద్ధం చేయాలని కలక్టర్లను



ఆదేశించారు.గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్దమైన వాటిలో ఇప్పటికే 752 ఆమోదం పొందగా వాటిలో 572 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించగా ఇంకా 602 ఆదర్శ గ్రామాలుగా ప్రకటించాల్సి ఉందన్నారు.గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్ గా ఆయా ఆదర్శ గ్రామాలకు ఇప్పటి వరకు 60.50 కోట్ల రూ.లు విడుదల అయ్యాయని సకాలంలో యుసిలు పంపితే మరిన్ని నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించు కోవచ్చని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. ఈవీడియో సమావేశంలో సెర్ప్ సిఇఒ వి.కరుణ,సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి యంయం.నాయక్,ఆశాఖ డైరెక్టర్ బి.లావణ్య వేణి,వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్,ఆశాఖ కమీషనర్ వీరపాండ్యన్,ఎపిఎంఎస్ఐడిసి విసి అండ్ ఎండి గిరీష్,గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఓంక్యాప్ ద్వారా లక్ష బ్లూకాలర్
# ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయండి**
**ఐటిఐల అభివృద్ధికి మిషన్ మోడ్ లో చర్యలు చేపట్టండి**
**స్కిల్ డెవలప్ మెంట్ సమీక్షలో మంత్రి నారా లోకేష్**



అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఓం క్యాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రూట్ మ్యాప్ రూపొందించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నర్సింగ్, వెల్డర్స్, ట్రక్కర్స్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్ తోపాటు జర్మనీ, జర్మనీ, ఇటలీల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. నర్సింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన యువతీయువకులకు ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి కేరళ మోడల్ ను అధ్యయనం చేయాలని అన్నారు. యూరప్ జిసిసిలలో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై దృష్టిసారించండి, అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఓంక్యాప్ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 2,774 మంది నర్సింగ్ అభ్యర్థులు విదేశీభాషల్లో శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. జర్మనీ, ఇతర విదేశీ భాషల్లో శిక్షణ కోసం DEFA, TELC (The European Language Certification) జర్మన్ లాంగ్వేజెస్ ఎసెస్ మెంట్ సెంటర్ ను రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ఎంఓయు చేసుకున్నట్లు చెప్పారు. నైపుణ్యం పోర్టల్ పై మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇందులో 23 విభాగాల డాటా బేస్ ను ఇంటిగ్రేట్ చేసినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న 4,639 భారీ, మధ్యతరహా పరిశ్రమలతో సంబంధించి వారికి అవసరమైన విధంగా వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేయాలని అన్నారు. వచ్చేనెలలో పోర్టల్ ప్రారంభించే సమయానికి ఉద్యోగాలకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని చెప్పారు. రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలను మిషన్ మోడ్ లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఐటిఐలలో మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనుల కోసం రూ.322 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఐటిఐలల్లో ప్రస్తుతం అడ్మిషన్లు పెరిగాయని, అయితే సిబ్బంది కొరత ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పిఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన, పిఎం ఇంటర్న్ షిప్ లలో ఎపిని నెం.1గా నిలపాలని మంత్రి అన్నారు. ఐటిఐలలో కరిక్యులమ్, టెస్టింగ్, ఇంటర్న్ షిప్, సర్టిఫికేషన్, ప్లేస్ మెంట్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు. పిఎం సేతు పథకం కింద ఐటిఐల అప్ గ్రేడేషన్ కు గల అవకాశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో 87 పాలిటెక్నిక్ లకు సంబంధించి 646 టీచింగ్, 2183 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు దేశంలోని సక్సెస్ మోడల్ ను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. హబ్ అండ్ స్పోక్ మోడల్ లో విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 3 హబ్ లు, వాటిని అనుబంధంగా 13స్పోక్స్ లలో ఐటిఐలను అభివృద్ధి చేయడానికి త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ అనుబంధ సంస్థ నామ్ టెక్ (New Age Makers%μ %Institute of Technology) రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'పెన్షన్, జిపిఎఫ్ అదాలత్'తో సత్వర పరిష్కారం : కలెక్టర్ నాగరాణి




భీమవరం అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు జిపిఎఫ్, పెన్షన్ కేసుల పరిష్కారానికి అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం భీమవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ శాఖల డిడిఓలకు రాష్ట్రస్థాయి అధికారులతో ఏర్పాటుచేసిన పెన్షన్, జిపిఎఫ్ కేసుల సమీక్ష సమావేశానికి రాష్ట్రస్థాయి అధికారులు.. ఎ.పి ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎస్.కౌశల్ కార్తీక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ మిస్.ఎన్.ఆశ్రిత పట్నాయక్, రాష్ట్ర ఖజానా మరియు లెక్కల అధికారి డా.ఎన్.మోహన రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎ.పి ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ మాట్లాడుతూ అకౌంటింగ్, బిల్స్ కు సంబంధించిన అన్ని విషయాలలో డిడివోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బిల్స్ సమర్పించేటప్పుడు ప్రొసీజర్ ప్రకారం విధిగా సమర్పించాలన్నారు వార్షిక బడ్జెట్ ఎస్టిమేషన్ సమర్పించేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ వ్యయం నిర్వహణలో డిడివోలు మొదటి వరుస జవాబుదారీతనం కలిగి ఉంటారన్నారు. అలాగే కార్యాలయాలు, ట్రెజరీలు, అకౌంటెంట్ జనరల్ కార్యాలయాల మధ్య డిడివోలు కీలకంగా ఉంటారు అన్నారు. రాష్ట్ర ఎజి కార్యాలయం గ్రాస్‌రూట్స్‌లో అకౌంటింగ్‌ను బలోపేతం చేయడం అనే బ్రోచర్‌ను డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ ఆఫీసర్ల ఆర్థిక నిర్వహణలో వారి కీలక పాత్ర" గురించి వారికి అవగాహన కల్పించడం లక్ష్యంగా బుక్ లెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ బుక్లెట్ ద్వారా బడ్జెట్ తయారీ, బిల్లుల ప్రాసెసింగ్, అకౌంటింగ్ సమస్యలు, పిడి ఖాతాల నిర్వహణ, రుణాలు, రికవరీల చికిత్స, అలాగే జీఎస్టీ–టీడీఎస్, ఐటీ – టిడిఎస్ వంటి చట్టబద్ధమైన తగ్గింపులపై తగ్గింపులపై ముఖ్యమైన మార్గదర్శకాలను ఉదహరించడం జరిగిందన్నారు. దీని ద్వారా రోజు రోజువారి ఆర్థిక లావాదేవీలు నిర్వహణ, ఆడిట్ లోపాలను సరిదిద్దుకోవడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా సర్వీసులో ఉన్న ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లాను ఎంపిక చేసిన నిర్వహించడం చాలా ఆనందించదగిన విషయం అన్నారు. జిల్లాలోని డీడీవోలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 9, 10 తేదీలలో జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున తరపున ఎపి అకౌంటెంట్ జనరల్ కార్యాలయం రాష్ట్రస్థాయి అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రేపు అక్టోబర్ 10వ తేది ఉదయం 10 గంటలకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియం నందు నిర్వహించే "పెన్షన్ అదాలత్" ను డిడివోలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. "గ్రాస్‌రూట్స్‌లో అకౌంటింగ్‌ను బలోపేతం చేయడం అనే బ్రోచర్‌ను డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ ఆఫీసర్ల ఆర్థిక నిర్వహణలో వారి కీలక పాత్ర" పై రూపొందించిన బుక్లెట్ ను ఎ.పి ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎస్.కౌశల్ కార్తీక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ మిస్.ఎన్.ఆశ్రిత పట్నాయక్, రాష్ట్ర ఖజానా మరియు లెక్కల అధికారి డా.ఎన్.మోహన రావు, ఎ.జి కార్యాలయం సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు టి.విజయ కుమార్, ఎస్. బాలాజీ, కే.లక్ష్మి విజయ దుర్గ, ఎస్.నాగ మురళి, జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఖజానా అధికారి మహ్మద్ మల్హర్ బేగ్, జిల్లా ఆడిట్ అధికారి ఎస్.మధు బాబు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు కే.ఆశిష్, అరుణ్ వ్యాసరాజు, ఎస్.కే.జకీర్, ఎం.నరేంద్ర, అషేర్, సుమని, కే సందీప్, తదితరులు పాల్గొన్నారు.




## బాణాసంచా తయారీ కేంద్రాలను తనిఖీ చేయండి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాలు**



అమలాపురం, అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లాలో ఉన్న అన్ని బాణాసంచా తయారీ యూనిట్లు, హెూల్ సేల్ విక్రయ కేంద్రాల్లో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి లైసెన్సులు, అనుమతులు, భద్రతా ప్రమాణాలకు సంబంధించి మూడు నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆర్డీవోలు, డీఎస్పీలు, తహశీల్దార్లు, అగ్ని మాపక, విపత్తుల స్పందన అధికారులు, కార్మిక శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా బృందాలు ఏర్పాటు చేసి బాణాసంచా తయారీ యూనిట్లు, హెూల్ సేల్ దుకాణాలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. బుధవారం జిల్లాలోని కొమరిపాలెంలో జరిగిన అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా మూడు రోజులపాటు తనిఖీల నిమిత్తం తయారీ యూనిట్లను హెూల్ సేల్ వ్యాపారాలను నిలుపుదల చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 18 వరకు బాణా సంచా తయారీ యూనిట్లు, 19 మంది హెూల్ సేల్ డీలర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ నోడల్ అధికారిగా తనిఖీ బృందాలు బాణాసంచా తయారీ యూనిట్లను, 19 హెూల్ సేల్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక అందించాలన్నారు. ఉల్లంఘనలకు పాల్పడితే ఆయా కేంద్రాలను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. ఈనెల 20వ తేదీన దీపావళి పండుగను పురస్కరించుకుని ఎంతమంది వర్తకులు షాపులు నిర్వహిస్తారో వారం రోజులు ముందుగానే తెలుసుకుని షాపుల నిర్వహణ కోసం స్థలాలను ఎంపిక చేసి విక్రయాలకు తాత్కాలిక లైసెన్సులను అందజేయాలన్నారు.షాపుల్లో, తయారీ కేంద్రాల్లో బాణాసంచా సామాగ్రి, అగ్ని నియంత్రణ పరికరాలు తనిఖీ చేయాలన్నారు. ఈ చర్యలు, తనిఖీలు దీపావళి సమయంలో ప్రమాదాల నివారణకు కీలకం అని, అన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యం లేకుండా సమగ్రంగా తనిఖీలు చేయాలని స్పష్టం చేసారు.

## శత్రు డ్రోన్లను వెతికి వేటాడే... 'సాక్షమ్'

**శత్రు డ్రోన్ల వేటకు భారత సైన్యం కొత్త అస్త్రం - 'సాక్షమ్' పేరుతో కౌంటర్ డ్రోన్ వ్యవస్థ కొనుగోలు**
**పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూపకల్పన**
**ఆపరేషన్ సిందూర్ తర్వాత కీలక నిర్ణయం - 3000 మీటర్ల ఎత్తు వరకు గగనతలంలో పూర్తి రక్షణ**
**ఏడాదిలోగా దళాలకు అందజేయాలని లక్ష్యం**



సరిహద్దుల్లో శత్రు దేశాల నుంచి డ్రోన్ల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యం కీలక చర్యలు చేపట్టింది. పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'సాక్షమ్' (SAKSHAM) అనే అత్యాధునిక కౌంటర్ డ్రోన్ వ్యవస్థను కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించింది. 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (BEL) ఈ వ్యవస్థను రూపొందించింది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన దాదాపు 400 డ్రోన్లను భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, డ్రోన్లను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ అవసరాన్ని సైన్యం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే 'సాక్షమ్' కొనుగోలుకు ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ (FTP) విధానంలో ఆమోదం తెలిపింది. రాబోయే ఏడాదిలోగా ఈ వ్యవస్థను అన్ని సైనిక క్షేత్రాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో సైన్యం కేవలం భూభాగంపైనే దృష్టి సారించేది. కానీ ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా, భూమికి 3,000 మీటర్ల (10,000 అడుగుల) ఎత్తు వరకు ఉన్న గగనతలాన్ని కూడా 'వ్యూహాత్మక యుద్ధ క్షేత్రం' (Tactical Battlefield Space)గా పరిగణిస్తున్నారు. ఈ ప్రాంతంలో శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తూనే.. మన వైమానిక దళాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడటమే 'సాక్షమ్' ప్రధాన లక్ష్యమని రక్షణ శాఖ అధికారులు వివరించారు. 'సాక్షమ్' వ్యవస్థ ఒక మాడ్యులర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. ఇది శత్రు డ్రోన్లను నిజ సమయంలో గుర్తించడం, ట్రాక్ చేయడం, వాటిని నిర్వీర్యం చేయడం వంటి పనులను చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ, ముప్పును ముందుగానే పసిగట్టి కమాండర్లకు వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తుంది. సెన్సార్లు, సాఫ్ట్‌కిల్, హార్డ్‌కిల్ ఆయుధ వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, గగనతలంలో పూర్తి స్థాయి భద్రతను అందిస్తుంది. రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–పాలస్తీనా వంటి ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల పాత్ర పెరిగిన తరుణంలో, భారత సైన్యం ఈ వ్యవస్థను సమకూర్చుకోవడం వ్యూహాత్మకంగా ఎంతో కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో 31 మంది అఖిల భారత సర్వీసు అధికారుల బదిలీ...

- పలు కీలక శాఖల్లో భారీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ నియామకం
- కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా చక్రధర్ బాబుకు బాధ్యతలు
- ఏపీపీఎస్సీ కార్యదర్శిగా రవి సుభాష్‌కు కొత్త పోస్టింగ్
- పౌరసరఫరాల సంస్థ సీఎండీగా శివశంకర్ లోతేటి



అమరావతి అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న 31 మంది అఖిల భారత సర్వీసు (ఏఐఎస్) అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు కీలక శాఖలకు కొత్త అధిపతులు రానున్నారు.ఈ బదిలీల్లో భాగంగా పలువురు సీనియర్ అధికారులకు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సామున్‌ను నియమించగా, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ బాధ్యతలను చక్రధర్ బాబుకు అప్పగించారు. అదేవిధంగా, ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కార్యదర్శిగా రవి సుభాష్, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా శివశంకర్ లోతేటి బాధ్యతలు చేపట్టనున్నారు. పౌరసరఫరాల శాఖ వైస్ ఛైర్మన్‌గా ఎస్. ఢిల్లీరావు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్‌గా పి. రంజిత్ బాషా, హౌసింగ్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌గా అరుణ్ బాబు నియమితులయ్యారు.

1. కొల్లాబత్తుల కార్తీక్ – నంద్యాల జాయింట్ కలెక్టర్
2. శ్రీధర్ బాబు – కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్
3. శుభమ్ బన్సల్ – పరిశ్రమల శాఖ డైరెక్టర్
4. మనజీర్ జిలానీ – వ్యవసాయ శాఖ డైరెక్టర్
5. అభిషేక్ గౌడ – ఏలూరు జాయింట్ కలెక్టర్
6. రవిసుభాష్ – ఏపీపీఎస్సీ కార్యదర్శి
7. నూరుల్ – కర్నూలు జాయింట్ కలెక్టర్
8. శివశంకర్ లోతేటి – ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ
9. ఢిల్లీ రావు – పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్
10. రాహుల్ మీనా – రాజమండ్రి మున్సిపల్ కమిషనర్
11. పి. రంజిత్ బాషా – ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్
12. అపూర్వ భరత్ – కాకినాడ జాయింట్ కలెక్టర్
13. మౌర్య భరద్వాజ్ – శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్
14. అరుణ్ బాబు – హౌసింగ్ కార్పొరేషన్ వైస్ సీఎండీ
15. జేవీ మురళి – సీసీఎల్ఏ కార్యదర్శి
16. సహదిత్ వెంకట్ త్రివినాగ్ – గృహనిర్మాణ శాఖ డిప్యూటీ కార్యదర్శి
17. టీఎస్ చేతన్ – సీసీఏఎల్ సంయుక్త కార్యదర్శి
18. కొమ్మిశెట్టి మురళీధర్ – ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి
19. ప్రసన్న వెంకటేశ్ – లెదర్ ఇండస్ట్రీస్ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ
20. బి. నవ్య – రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వైస్ చైర్మన్
21. ఎస్. భరణి – స్టెప్ కమిషనర్
22. ప్రవీణ్ ఆదిత్య – ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ
23. తిరుమణి శ్రీపూజ – అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్
24. కేవెల్ విశ్వనాథన్ – ఐ అండ్ పీఆర్ డైరెక్టర్
25. గోవిందరావు – పౌరసరఫరాల శాఖ
26. ఎస్. చిన్నరాముడు – ఎస్సీ కమిషన్ కార్యదర్శి
27. జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ – ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ
28. ఎస్ఎస్ భావన – బాపట్ల జాయింట్ కలెక్టర్
29. సి. విష్ణుచరణ్ – సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ కార్యదర్శి
30. ఎస్ఎస్ శోభిక – వైద్యఆరోగ్య శాఖ డిప్యూటీ కార్యదర్శి
31. అభిషేక్ కుమార్ – ఏపీ మారిటైం బోర్డు సీఈవో

## త్వరలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు
# పెండింగ్ రాయితీలు చెల్లింపు

**రేపటి కేబినెట్ కు క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ**
**ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష**



ఉండవల్లి, అక్టోబర్ 09 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు త్వరలోనే పెండింగ్ రాయితీలు చెల్లించేందుకు అవసరసమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. స్టార్టప్ ల వృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలి. మరో రెండు నెలల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వెయ్యి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీపైనా సమావేశంలో చర్చించారు. రేపటి కేబినెట్ సమావేశంలో క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్, ఇన్నోవేషన్ సొసైటీ, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ పైనా సమావేశంలో చర్చించారు.

**పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు**

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఆయా పెట్టుబడుల ప్రస్తుత స్థితిపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో గూగుల్, సత్వా, టీసీఎస్, ఏఎన్ఎస్ ఆర్ వంటి కంపెనీలు త్వరితగతిన తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. ఇందుకు టాప్–100 డెవలపర్స్, ఐటీ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, ఎస్.పి మల్లికా గార్గ్, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ గీతాంజలి శర్మ, ఆర్టీఐహెచ్ సీఈవో పి.ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈవో సౌర్యమాన్ పటేల్, ఈడీబీ సీఈవో శశికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, జీఎం విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# తాతినేని రాధాకృష్ణ గృహప్రవేశం వేడుకలో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్




**చింతలపూడి న్యూస్ , అక్టోబర్ 9 , తెలుగు రాష్ట్రం ప్రతినిధి.**
లింగపాలెం మండలం శింగగూడెం గ్రామం లొ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతిన రాధాకృష్ణ గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు , బంధుమిత్రులు అభిమానులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ అనధికార లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం వినియోగించుకొనండి



**చింతలపూడి న్యూస్, అక్టోబర్9, తెలుగు రాష్ట్రం ప్రతినిధి.**
ఆంధ్ర ప్రదేశ్ అనధికార లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం వినియోగించుకొనండి. అనధికార లేఔట్లలో 30:06:2025 కి ముందు ప్లాటుకొని బాధపడుతున్న వారికి ప్రభుత్వం సదవకాశాన్ని ఇస్తుంది. అనధికారలే అవుట్ లో ప్లాటుకొని అది రిజిస్ట్రేషన్ అయి ఉన్న ఎడల దానిని నగర పంచాయితీ వారి ద్వారా నిర్ణయించబడిన రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకునే మంచి అవకాశాన్ని చేజార్చుకోవద్దని నగర పంచాయతీ కమిషనర్ తెలియజేయుచున్నారు. అట్లు క్రమబద్ధీకరించుకొనని పక్షంలో ఆ స్థలంలో భవన నిర్మాణం చేపట్టడానికి అనర్హులుగా పరిగణించబడతారు. భవిష్యత్ లో ఆ సర్వే నంబర్ బ్లాక్ చెయ్య బడుతుంది.గాని, మరి ఏ ఇతర ప్రభుత్వ సర్వీసులు అనుమతించబడవు.అంతేకాకుండా భవిష్యత్ లో ఆ సర్వే నంబర్ బ్లాక్ చెయ్యబడుతుంది.కావున ప్రతి ఒక్క అనధికార లేఅవుట్, ఫ్లాట్ యజమానులు ఈ సదవకాశాన్ని చివరి తేదీ 23:10:2025. లోపు వినియోగించుకొనగలరు.

# వైసీపీ అబద్ధపు ప్రచారాలపై దృష్టి పెట్టాలి

## ముత్యాల బాబ్జి



**కొత్తపేట, అక్టోబర్ 9 ( తెలుగు రాష్ట్రం ):**
రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతున్నారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి ఆరోపించారు. 2014 నుండి 2019 మధ్యలో జరిగిన అసత్యపు ప్రచారాల కంటే ప్రస్తుతం వైసీపీ నేతలు మరింత దుష్ప్రచారానికి తెగబడుతున్నారని ఆయన విమర్శించారు. ఎన్డీఏ కూటమి నేతలు ఈ అబద్ధపు ప్రచారాలపై తగిన దృష్టి సారించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుకున్న ఫలితాలను సాధించడం కష్టమవుతుందని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహా ఆ పార్టీ గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని ముత్యాల బాబ్జి అన్నారు. “మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు, ఎక్కడపడితే అక్కడ బెల్ట్‌షాపులు నడుస్తున్నాయంటూ వారు చేస్తున్న ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదు. నిజంగా ఎక్కడైనా బెల్ట్‌షాపులు ఉంటే సంబంధిత విభాగాలకు సమాచారం ఇచ్చి చర్యలు కోరవచ్చు” అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను తెలుసుకునేలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ముత్యాల బాబ్జి పిలుపునిచ్చారు

# 32వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**టీ. నర్సాపురం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేకరి)**
:ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా 32వ మహాసభలు ఈనెల 27,28, 29 తారీకులలో టీ. నర్సాపురం మండల కేంద్రంలో జరుగుతున్నాయని సంగం మండల కార్యదర్శి బొడ్డపాటి రాజు తెలుగు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు గూడెల్లి వెంకట్రావు పత్రికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు టీ. నర్సాపురంలో మొదటిసారిగా నిర్వహిస్తున్నామని ఉపాధి కూలీలు కూలి రేట్లు భూమి ఇళ్ల స్థలాలు రోడ్డు సమస్యలు రైతాంగ సమస్యల వంటి నిరంతరం పని చేస్తున్న సంగం నూతన ఉద్యమాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యచరణ రూపొందించుకోనటానికి మూడు రోజుల పాట ఈ మీటింగ్స్ టీ.నర్సాపురంలో జరుగుతున్నాయని మీటింగ్స్ జయప్రదం కోరుతూ గ్రామాలలో ఇంటింటికి తిరిగి సంఘం కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ ప్రచారం జరుపుతున్నారు. 27 28 29 తారీకులలో జరిగే మహాసభలు ప్రజలు కార్మికులు రైతాంగం యావన్మంది సహకరించి జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధులు గంగాభవాని, బుద్ధుల దుర్గమ్మ, ఇందిరా, పార్వతి, కుందా చెల్లమ్మ, పైదా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులు కౌశలం సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

## -మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా



**నాయుడుపేట, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని నిరుద్యోగులు అందరూ కౌశలం సర్వేను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కౌశలం సర్వే 10వ తరగతి నుంచి ఆపై చదువుకున్న ప్రతి ఒక్కరు కౌశల్యం సర్వే నువ్వు చేయించుకోవాలని తెలిపారు. 50 సంవత్సరాల లోపల చదువుకున్న ప్రతి ఒక్కరు సచివాలయంలో కౌశలం సర్వే చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన లింకు ద్వారా ప్రతి ఒక్కరు ఈ సర్వే ను పూర్తి చేయాలన్నారు. సర్వే లింకు పూర్తి చేసుకున్న అందరికీ ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఇంటి దగ్గరే ఉండి పని చేసుకొని లబ్ధి పొందడానికి సహాయం చేస్తారని తెలిపారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ ఈ సర్వే ను 2,3 రోజుల్లో పూర్తి చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు సచివాలయ సెక్రటరీని సంప్రదించాలనిమీకు సమాచారం కొరకు సచివాలయ సెక్రటరీని సంప్రదించి సర్వే పూర్తి చేయించుకోవాలని తెలియజేశారు.

# ఆర్.సి.యం చర్చ్ కి 50 వేలు విరాళం అందించిన శీలం కుటుంబ సభ్యులు



**టీ నర్సాపురం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
వెలగపాడు పంచాయతీ వీరభద్రవరం గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ఆర్.సి.యం చర్చ్ కి టైల్స్ ఇస్తాను అన్నమాటకి కట్టుబడి ఈరోజు ఆ టైల్స్ కి ???? వేల రూపాయలు సంఘస్తులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ విరాళంగా అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ మాటలు చెప్పడం కాదు, చేతలతో చేసి చూపుడం ఆ కుటుంబం యొక్క లక్ష్యం, అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వెలగపాడు గ్రామ సర్పంచ్ శ్రీ నైనారపు జలపాలు, వార్డు నంబర్స్ చింతపల్లి మాధురి , మాంద్రు నాగమణి , గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జోనుబోయన వెంకటేశ్వరావు, సంఘ పెద్దలు చర్చ్ పాస్టర్ యేసుపాదం , గంటా ధర్మారావు, యడ్లపల్లి సీతారాములు , సాయి వినయ్ యూత్ చింతపల్లి నాగు, గంటా భారత్, చింతపల్లి అజయ్, మానుకొండ అశోక్, గద్దం నాగేంద్ర, గుడిదల సత్తిబాబు, గంటా శ్రీరామ్, గంటా వెంకటేశ్వరావు, నారిందల భాస్కర్ రావు, చింతపల్లి సిద్దిరాజు , గంగాధర్, రాసాగొర్ల లక్ష్మయ్య, నైనారపు నాగేశ్వరావు, రావి సంజీవిరావు, గంటా వరలక్ష్మి, వేములమ్మ చింతపల్లి అచ్చమ్మ, గద్దం నాగమణి, నారిందాల రాములమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ కూటమి ప్రభుత్వం ముందంజ



**కూనవరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హాస్పిటల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ద్వారా ప్రజలకు వైద్య అధికారి సూపర్నెంట్ మహేష్ గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ద్వారా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ వైద్యరంగంలో ప్రతి పేద మధ్యతరగతి కుటుంబం లబ్ధి పొందే విధంగా ముఖ్యంగా లైఫ్ ఇన్సూరెన్స్ అనేది గతంలో 18% ఉండేది ఇప్పుడు జీరో పర్సెంట్ అవ్వడం జరిగింది అలాగే తగ్గిన జీఎస్టి ద్వారా కోవిడ్ వ్యాక్సిన్లు ఆక్సిజన్ దీర్ఘకాలిన వ్యాధులతో బాధపడేవారు గుండె జబ్బు షుగర్ ఎన్నో రకాలైన వ్యాధులకు జీఎస్టీ ద్వారా మందులు రేట్లు తగ్గడం జరిగింది అని ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని ఎంపీడీవో జగన్నాధ రావు, కూనవరం మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హెచ్ రవి, ఎడ్ల రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాంకు ఘన నివాళి



**ముమ్మిడివరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
బామ్ సెఫ్, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ 19వ వర్ధంతి కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం ఆధ్వర్యంలో పోలమ్మ చెరువు వద్ద ఉన్న పార్టీ జెండా స్థూపం వద్ద జరిగింది. ఈ సందర్భంగా బి.యస్.పి నాయకులు జిల్లా ఇంచార్జ్, నియోజకవర్గం ఇంచార్జ్ వాకపల్లి భీమారావ్, నియోజకవర్గం అధ్యక్షులు బడుగు భీమేశ్వరరావు, అసెంబ్లీ ఇంచార్జ్ కుసుమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పరమట వెంకట్ శ్రీను, కోశాధికారి దాసరి శ్రీనివాస్, నగర పంచాయతీ కన్వీనర్ పందిరి శ్రీనివాస్, నల్లా నాగేశ్వరరావు, గోడా వెంకటేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ వాకపల్లి భీమారావ్ మాట్లాడుతూ అంబెద్కర్ మహనీయుని ఆశయాల కోసం తన ఉద్యోగాన్ని, కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప అంబెద్కర్ వాది కాన్షిరాం గారని కొనియాడారు. అనచబడిన కులాలకు రాజ్యాధికారం అందించిన ఘనుడు అని అన్నారు. అధ్యక్షులు బడుగు భీమేశ్వరరావు మాట్లాడుతూ బి.సిలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేసారని అన్నారు.

# అనధికార లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం వినియోగించుకొనండి



**చింతలపూడి, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
అనధికార లేఔట్లలో ఈ ఏడాది జూన్ 30 కి ముందు ప్లాటుకొని బాధపడుతున్న వారికి ప్రభుత్వం సదవకాశాన్ని ఇస్తుంది. అనధికారలే అవుట్ లో ప్లాటుకొని అది రిజిస్ట్రేషన్ అయి ఉన్న ఎడల దానిని నగర పంచాయితీ వారి ద్వారా నిర్ణయించబడిన రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకునే మంచి అవకాశాన్ని చేజార్చుకోవద్దని నగర పంచాయతీ కమిషనర్ తెలియజేశారు. అట్లు క్రమబద్ధీకరించుకొనని పక్షంలో ఆ స్థలంలో భవన నిర్మాణం చేపట్టడానికి అనర్హులుగా పరిగణించబడతారని భవిష్యత్ లో ఆ సర్వే నంబర్ బ్లాక్ చెయ్యబడుతుందని అన్నారు. మరి ఏ ఇతర ప్రభుత్వ సర్వీసులు అనుమతించబడవని అంతేకాకుండా భవిష్యత్ లో ఆ సర్వే నంబర్ బ్లాక్ చెయ్యబడుతుంది. కావున ప్రతి ఒక్క అనధికార లేఅవుట్, ఫ్లాట్ యజమానులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ



**చింతూరు, అక్టోబర్ 9(తెలుగురాష్ట్రం విలేకరి):**
ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు, మందులు, వైద్య వస్తువులపై ఇటీవల వస్తువులు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపు గురించి అవగాహన కల్పించడ%శీ%లో భాగంగా, చింతూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) వైద్య అధికారులు, సిబ్బంది, ఆశా కార్మికులు, స్థానిక సమాజ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో అవగాహన ర్యాలీని నిర్వహించింది. జీ.ఎస్టీ తగ్గింపు యొక్క సానుకూల ప్రభావం గురించి ప్రజలకు తెలియజేయడం ఈ ర్యాలీ లక్ష్యం. సరసమైన ఆరోగ్య సంరక్షణ కోసం వాదించడం, ఇటీవలి పన్ను సంస్కరణల ప్రయోజనాలపై పౌరులకు అవగాహన కల్పించడం అనే నినాదాలతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లను పాల్గొనేవారు ప్రదర్శించారు. ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. వి.కోటిరెడ్డి ప్రసంగిస్తూ జీ. ఎస్టీ తగ్గింపులు రోగులకు, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా బలహీన నేపథ్యాల నుండి వచ్చిన వారికి, మందులు, వైద్య పరికరాలపై వారి జేబులో నుండి అయ్యే ఖర్చును తగ్గించడం ద్వారా గణనీయంగా సహాయపడతాయని చెప్పారు. ఈ ప్రయోజనాలు ప్రతి ఇంటికి చేరేలా చూసుకోవడంలో ప్రజలలో అవగాహన యొక్క ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. ఆరోగ్య సంరక్షణను మరింత సరసమైనదిగా చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వారు సద్వినియోగం చేసుకునేలా ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, ప్రజలు ఈ మార్పుల గురించి తెలియజేయడం చాలా అవసరం అని ఆయన అన్నారు. వైద్య వస్తువులు, సేవల ధరలలో అవగాహనను ప్రోత్సహించడానికి, పారదర్శకతను నిర్ధారించడానికి ఆరోగ్య శాఖ విస్తృత ప్రచారంలో భాగం, తద్వారా పౌరులు ఆరోగ్య సంబంధిత నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏం వి కోటిరెడ్డి సూపరింటెండెంట్ , డా రమణరావు గైనిక్, డా మహేష్ ఎస్ ఎన్ సి యూ మెడికల్ ఆఫీసర్, హెడ్ నర్స్ కుమారి, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జీఎస్టీ ధరల తగ్గింపుపై అవగాహన కార్యక్రమం




**పోలవరం, అక్టోబర్ 9(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో జీఎస్టి ధరల తగ్గింపు పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఆసుపత్రి కరస్పాండెంట్ పి. రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ పాల్గొన్నారు. తొలిత ఆయన ప్రభుత్వ ఆసుపత్రి వార్డుల్లో వైద్యం అందుకుంటున్నా, రోగులను పరామర్శించి, వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ధరలపై పన్ను భారం తగ్గించడంతో సామాన్య మానవులకు అందుబాటు ధరలలోనే, వ్యవసాయ పనిముట్లు, నిత్యవసర వస్తువులు.. ఇలా అనేక వస్తు ధరలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ జీఎస్టీ ధరలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్ల డాక్టర్, స్త్రీల ప్రసూతి డాక్టర్లను నియమించాలని ప్రజలు ప్రశ్నించగా.. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మెడికల్ షాప్స్ యూనియన్ ప్రెసిడెంట్, మండవల్లి సుబ్బారావు, సింహాద్రి, ప్రసాద్, లక్ష్మణరావు, అప్పారావు, గుప్తా, ఇంచార్జ్ ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్ బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి వై. కొండలరావు, వైద్యులు వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను అమలు చేయని అధికారులపై
# క్రిమినల్ కేసులు వెయ్యండి



**కూనవరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):** గురువారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో భారత రాజ్యాంగం ఆదివాసుల హక్కుల రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ చట్టాలను అమలు చేయని ఏజెన్సీ ప్రాంత అధికారులు పై క్రిమినల్ కేసులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలేరుపాడు మండలం ఏజెన్సీ ఉన్న ప్రాంతంలో ఆదివాసి చట్టాలను అమలు చేయకుండా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, స్థానిక రెవెన్యూ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీని మూలాన ఏజెన్సీ ప్రాంత హక్కులు ఆదివాసులకు అందని ద్రాక్ష గానే మిగులుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. వేలేరుపాడు మండలంలో పోలవరం ప్రాజెక్టు కింద ముంపుకు గురవైన ఆదివాసులకు చాలా మందికి ఇప్పటికీ సరైన న్యాయం జరగలేదని భూమికి భూమి కోసం నష్టపరిహారం కోసం ఇంకా కార్యాలయాలు చుట్టూ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆయన అన్నారు. అన్ని హక్కుపత్రాలు ఉన్న కొంత మందికి భూమి లేదంటూ సాకులు చూపిస్తూ, ఆదివాసిల దగ్గర ఉన్నవి నకిలీ ధ్రువపత్రాలని అధికారులు చెప్పటం దుర్మార్గమైన విషయమని అన్నారు. కానీ మైదాన ప్రాంతాల నుండి పలసల వచ్చి వేలేరుపాడు ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టానికి వ్యతిరేకంగా నివాసాలు ఏర్పరచుకొని అక్రమ కట్టడాలు కట్టుకొని భూకబ్జాలు చేసి ప్రభుత్వ భూములను ఆదివాసి భూములను ఆక్రమించుకొని వ్యవసాయం చేసుకుంటున్న వారికి మాత్రం ఎటువంటి కొర్రి లేకుండా దొడ్డిదారిలో కోట్ల రూపాయలు పోలవరం నష్టపరిహారం చెల్లించారని ఆయన మండిపడ్డారు. నాన్ ట్రైబల్స్ కి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పోలవరం ప్యాకేజీ ఏవిధంగా ఇచ్చారో బహిరంగంగా తెలియజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలేరుపాడు మండల కేంద్రం మొత్తం కూడా నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు మరియు వ్యాపార దుకాణాలు నడుస్తున్నాయని ఆర్ అండ్ బి స్థలాలను కూడా ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తూ ఉంటే 1/70 చట్టం, 1905 భూ అక్రమ నిషేధిత చట్టం మరియు 188 జీవో ప్రకారం వాటిపై చర్యలు తీసుకోకుండా రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు. చట్టాలకు విరుద్ధంగా మైదాన ప్రాంతాల నుండి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ కి స్థిర నివాసాలు కట్టుకోవటానికి వ్యాపారాలు నిర్వహించడానికి ఎన్ఓసిలు జారీ చేస్తున్న స్థానిక పంచాయతీ రెవిన్యూ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఉయిక ముత్యాలరావు, ఏవీఎస్పీ మండల అధ్యక్షులుపొట్ల మోహన్ దొర, శ్రీకాంత్, గణేష్, బ్రహ్మయ్య, పుల్లారావు, వెంకటేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధ డిపో ఏర్పాటు చేయవద్దు

### -సి.పి.ఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వనజ



**జీలుగుమిల్లి, అక్టోబర్ 9(తెలుగురాష్ట్రం విలేఖరి):** మండలంలోని నివాస గృహాలు, పచ్చని వ్యవసాయ భూములలో కాకుండా వేరే చోట నిస్సారమైన ఉన్న భూములలో నేవీ ఆయుధ డిపో పెట్టుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య సూచించారు. గురువారం వంక వారి గూడెం పంచాయతీ మడకం వారి గూడెం గ్రామంలో గిరిజనులతో సమావేశమై పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ గ్రామానికి వచ్చి అధికారులు, పాలకపక్ష నేతలు నేవీ ఆయుధ డిపో వలన ఉపాధి కల్పిస్తామని చెప్పితే నమ్మవద్దని తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలో ఏవైనా ఫ్యాక్టరీలు పెట్టాలంటే గ్రామసభ ఆమోదం, పీసా చట్టం అనుమతులు తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ అనుమతులు లేకుండా నావి ఆయుధ కర్మాగారం పెట్టడానికి ఆస్కారం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కంపెనీల పేరుతో సుమారు నాలుగున్నర లక్షల చెట్లు నరికి వేశారని అన్నారు. ప్రాజెక్టులు వస్తే ఉద్యోగాలు అని మోసం చేసి వారిని నమ్మవద్దని అన్నారు. పోలవరం నిర్వాసితులను పట్టించుకోకుండా వదిలేసినట్లే మిమ్మల్ని కూడా వదిలేస్తారని అన్నారు. గిరిజనులు అంతా ఐక్యంగా ఉంటే వామపక్షాలు మీకు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. నేవీ అయిదు డిపో మాకు వద్దు అంటూ పెద్ద ఎత్తున గిరిజనులు నినాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కొప్పుల నాగరాజు, మండల కార్యదర్శి కారం దారయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మునీరు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తగరం బాబురావు, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు ఈ. భూషణం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం సిపిఐ మండల కార్యదర్శులు జేవీ రమణ రాజు, టి. ఆంజనేయరాజు, చొడం దుర్గ, వామపక్ష నాయకులు బాల యేసు, బాడిశ రాము, కొన్ని లక్ష్మణ్, వీరంకి దుర్గారావు, కురాకుల బాబురావు, కోరం బుజ్జి, బేతి కిషోర్, కొర్లపాటి బాబు, కంచర్ల గురవయ్య, పీసా కమిటీ సభ్యులు ఎం. శేషారావు, ఎం. మల్లేశ్వరరావు, గిరిజనులు పాల్గొన్నారు..

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు



**వి ఆర్ పురం, అక్టోబర్ 9(తెలుగురాష్ట్రం విలేఖరి):** రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రగాణం నందు స్థానిక వైద్యులు స్వర్ణలత ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ గురించి వైద్య, అటవీ, సచివాలయ, ఇతర సిబ్బంది సభ్యులకు వారికీ అర్థమయ్యే రీతిలో కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్టిల తగ్గింపులపై చక్కగా వివరించటం జరిగింది. ఈ జీఎస్టీల తగ్గింపు సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆమే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఇమ్మానుయేలు, మాజీ ఎంపిటిసి ముత్యాల రామారావు, సీనియర్ నాయకులు మామిడి రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జిఎస్టిపై తగ్గింపు నిర్ణయం ప్రజలకు శుభసూచనమని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాటానికి ఈ ప్రక్రియ దోహదపడుతుందని వారన్నారు. స్థానిక ఎంపీడీవో ఇమ్మానుయేలు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపులపై కేంద్రం కీలక సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ ప్రజలకు, వ్యాపారస్తులకు జిఎస్టి సవరణపై విస్తృత విస్తృత ప్రచారం చేసి వారికి అవగాహన కల్పించడం జరిగిందని వారన్నారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్- సేవింగ్ బ్యానర్లు పట్టుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి పంచాయతీ సెక్రటరీ దుర్గాప్రసాద్, వైద్య సిబ్బంది పీహెచ్ఎన్ భద్రకాళి, హెచ్.వి. సీతమ్మ, హెచ్ ఏలు సత్యనారాయణ, రతయ్య, ఏఎన్ఎంలు ఏం. పార్వతి, టి. లక్ష్మి, ఆశ వర్కర్లు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుని నృత్య ప్రదర్శనకు ఎమ్మెల్యే చిర్రి సాయం



**జీలుగుమిల్లి, అక్టోబర్9 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కుక్కునూరు మండలం మారేడుబాక గ్రామంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం జరగనున్న దివ్యాంగుల నృత్య ప్రదర్శనకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రూ.20 వేలు ఆర్థిక సాయం అందించి కళలపై, దివ్యాంగులపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. గురువారం మండలంలోని బర్రింకలపాడు తన క్యాంపు కార్యాలయంలో ఈ సహాయాన్ని తన ట్రస్ట్ ద్వారా ఈ సహాయని అందించారు. సుప్రీం సినిమా ద్వారా ప్రసిద్ధి పొందిన దివ్యాంగుల నృత్య దర్శకుడు నాగేశ్వరరావు స్వయంగా ఎమ్మెల్యే బాలరాజును కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ దివ్యాంగుల సూపర్ టాలెంట్ డాన్స్ షో దివ్యాంగులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ షో-కు తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే బాలరాజు హామీ ఇచ్చారు.

## టిడ్కో లబ్ధిదారుల బ్యాంకు రుణాలు చెల్లించాల్సిందే..



**తాడేపల్లిగూడెం, అక్టోబర్9 (తెలుగురాష్ట్రం విలేకరి):** టిడ్కో గృహసముదాయాల్లో బ్యాంక్ రుణాలు ద్వారా ప్లాట్లు పొందిన లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ రుణాలను చెల్లించాలని యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీఎం.శ్రీనివాస్ సూచించారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని ట్రిడ్ కొ లబ్ధిదారులకు బ్యాంకు రుణాలపై గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారులు నెలవారి వాయిదాలను చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ తమ రాబడిని బట్టి వాయిదాలు ఉండాలని లేదంటే భారీ మొత్తంలో వాయిదాలు చెల్లించాలంటే తాము భరించలేమని బ్యాంకు అధికారులకు మొరపెట్టుకున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పడంతో వాయిదాలు కట్టకుండా వదిలేశామని మళ్లీ వాయిదాలు కట్టమంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ప్రదీప్ మాలిక్, సీనియర్ మేనేజర్ భాస్కరరావు, మేనేజర్ లోకేష్, చినబాబు, విజయ్, రామకృష్ణ, సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ లింగంపల్లి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జీవనజ్యోతి భీమా పైకం అందజేత



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యువజన పథకం ద్వారా సహజ మరణానికి మంజూరైన రెండు లక్షల రూపాయల బీమా పైకాన్ని స్థానిక ఎస్బిఐ టౌన్ బ్రాంచ్ మేనేజర్ పిఆర్ సతీష్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ పాడిశెట్టి పద్మజ శ్రీనివాస్ ఎస్బిఐ సేవింగ్స్ అకౌంట్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం నిమిత్తం ఏడాదికి రూ.436 లు చెల్లించినారు. ఖాతాదారుడు ఆకస్మిక మరణంతో అతని భార్య పాడిశెట్టి ఉమాకు రెండు లక్షల రూపాయల బీమా పైకాన్ని గురువారం అందజేశామన్నారు. ఖాతాదారులందరూ తప్పనిసరిగా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి

### -ఎంపీడీవో చంద్రశేఖర్



**తాడేపల్లిగూడెం, అక్టోబర్9 (తెలుగురాష్ట్రం విలేకరి):** ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి పాలనలో మెలకువలు తెలుసుకోవడం ద్వారానే గ్రామాల అభివద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో వి. చంద్రశేఖర్ తెలిపారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులుగా పెంటపాడు, తణుకు మండలాల కార్యదర్శులు, సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డిప్యూటి ఎంపీడీవో ఎం.వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిధులతో పథకాలు, పరిపాలనపై పూర్తి అవగాహన అవసరమని వివరించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు పలు అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## బోధనేతర - విద్యా శక్తి కార్యక్రమాన్ని బహిష్కరించండి

### ఫ్యాప్టో ఆధ్వర్యంలో మండల ఎంఈఓకి మెమోరాండం సమర్పణ



**వి. ఆర్. పురం, అక్టోబర్ 9(తెలుగురాష్ట్రం విలేఖరి):** మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతున్నదని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని, పలు దఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏమాత్రం పట్టించుకోనందున అక్టోబర్ 7 వ తేది విజయవాడ ధర్నా చౌక్ నందు ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన పోరుబాట కార్యక్రమంలో బోధనేతర పనులను 2025 అక్టోబర్ 10 తేది నుండి బహిస్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసిన విషయాన్ని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాము అని ఫ్యాప్టో నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజన పథకమునకు సంబందించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడతారని, మూల్యంకనానికి సంబందించి పరీక్షల నిర్వహన తప్ప, ఏ ఇతర బోధనేతర పనులుగాని, అనవసరమైన గూగుల్ షీట్స్ నింపడం గాని, విద్యాశక్తి, జి. ఎస్. టి. 2.%ఉ% లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టజేలామని ఫ్యాప్టో నాయకులు ఎం. ఈ. ఓ కి ఇచ్చిన మెమోరాండం లో పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్. నాగేశ్వరరావు,ఎన్. జగదీష్,ఎన్. రామకృష్ణ, జె. బాబురావు, ఎన్. ప్రసాద్, టి. అర్జున్, ఏ. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్



**భీమవరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** భీమవరం పట్టణంలోని వ్యాపారస్తులను నివాసస్తులను కలిసి జీఎస్టీపై అవగాహన కార్యక్రమాన్ని భీమవరం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భీమవరం పట్టణంలోని 39 వార్డులలో ఇంటింటికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దుల రాము తెలిపారు. కార్యక్రమం అనంతరం భీమవరం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో మద్దుల రాము మాట్లాడుతూ ఎన్డీఏ కుటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి పన్నులపై అవగాహన కార్యక్రమాన్ని భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆదేశాల అనుసారం శుక్రవారం ఉదయం 10 గంటలకు భీమవరం 6వ వార్డు బొక్కవారిపాలెం రామాలయంవద్ద నుండి ఇంటింటికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ ప్రతి వార్డులోని బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు కమిటీల నాయకులు అనుబంధ సంస్థ కమిటీల నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడీపీ అధిష్టానం పిలుపునిచ్చిన జిఎస్టి కార్యక్రమంపై ఇంటింటికి అవగాహన కార్యక్రమంలో టిడిపి శ్రేణులు విస్తృతంగా పాల్గొని మైటిడిపి యాప్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ భీమనాదం వీరశేషారావు, దాసాంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్త గంధం రాధ, పట్టణ టిడిపి కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి అప్పలరాజు మాస్టర్, మండవల్లి ఈశ్వర్, నేదునూరి గంగాధర్ తిలక్, యలమంచిలి శ్రీనివాస్, సిహెచ్. తిరుపతయ్య, చోడిశెట్టి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

## చెకుముకి -సైన్స్ సంబరాల
# పోస్టర్ ఆవిష్కరణ



**కూనవరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం విలేఖరి):** జనవిజ్ఞానవేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు 2025 సంవత్సరంకు సంబందించిన వాల్ పోస్టర్ ను మండల విద్యా వనరులు కేంద్రం కూనవరంలో అల్లూరిసీతారామరాజు జిల్లా-2 ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అల్లూరి జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 8,9,10 తరగతులు విద్యార్థులందరూ ఈ చెకుముకి సైన్స్ సంబరాలకు సంబందించిన పరీక్షలు వ్రాసే అవకాశం ఉంటుందని, ఈ పరీక్షలు అక్టోబర్ 18వ తేదిన పాఠశాల స్థాయి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షలు అన్ని యాజమాన్యాల విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉంటుంది. అలాగే మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నవంబర్ 1వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, జిల్లా స్థాయి పరీక్షలు నవంబర్ 23వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం యు. టి. ఎఫ్. అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు, ఆనంద్, లక్ష్మి, నాగదుర్గ, రామలక్ష్మి, లచ్చి రెడ్డి, సీత, సత్య వతి, శాంతి, ప్రియాంక, కుమారి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలకు చీడపీడలపై రైతులు
## అప్రమత్తంగా ఉండాలి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్9 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఉద్యాన పంటలను ఆశించే చీడపీడలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ బి.గోవిందరాజులు సూచించారు. మండలంలోని వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో రబీ పంటలపై పురుగు, తెగుళ్లను ఎలా నివారించాలి అనే అంశంపై ఆర్ ఎస్ కె, అగ్రికల్చరల్ ఉద్యోగులకు, రైతులకు గురువారం ఆయన అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గోవిందరాజులు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లో అన్ని పంటలను ఆశించి రైతులను ఆందోళన కలిగించేది ఆఫ్రికా పెద్ద నత్త అని తెలిపారు. ఆ నత్తల నుంచి నివారణ చర్యలు ఏ రకంగా చేపట్టాలో తెలియజేసారు. కోకో పంటలో వచ్చే సమస్యలపై చర్చించి, కరపత్రాలను పంపిణీ చేశారు. డాక్టర్ పి విజయలక్ష్మి మాట్లాడుతూ కోకో పంట పూత దశలో ప్లాటినం, ప్లాటికోపర్ అనే తెల్లటి బూజు వంటి కదిలే పురుగులను గుర్తించామని చెప్పారు. ఈ తల్లి పిల్ల పురుగులు ఎదిగే పూత, పిందే, లేత పిందెల నుంచి రసం పీల్చడంతో అవి ఎదగటం లేదన్నారు. రెండో దశ పూతలో కాయ, కాయ ద్వారా వచ్చే గింజలకి ఎక్కువ ధర పలుకుతుందన్నారు. ఈ దశలో కాయను తొలిచే పురుగును ప్రధానంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. కొబ్బరి తోటలను ఆశించే సర్పిలాకల్ తెల్ల దోమను ఐసీరియా, బదనికలు ఉపయోగించి సామూహికంగా నివారించాలని శాస్త్రవేత్తలు సూచించారని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఆర్.ఎస్.కె, విహెచ్ఎ ఉద్యోగులు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి, క్రీడా ప్రోత్సాహం
## కూటమి సర్కారు ప్రధాన ధ్యేయం
### స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి



**పోలవరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె గురువారం పత్రికా ప్రకటన చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసే స్థితికి నెట్టారని, అప్పుల కుప్పలుగా మార్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం దిశగా నిర్ణయాత్మక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. మహిళా అభివృద్ధి కోసం 'దీపం%-%2' పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, ప్రతి విద్యార్థికి నగదు సాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడమే కాకుండా, అది ప్రజల్లో విశేష స్పందన పొందిందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే చేసిన మొదటి సంతకం డీఎస్సీ నియామకాల పట్ల కూటమి ప్రభుత్వ కట్టుబాటును స్పష్టం చేస్తోందని ఆమె పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఈ ప్రభుత్వంలోనే సాధ్యమయ్యాయని జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కూటమి ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతలని డైరెక్టర్ స్పష్టం చేశారు.

# బీసీ వసతి గృహాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 9 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఐదేళ్ళ వైసీపీ పాలనలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను గాలికి వదిలేశారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ15 నెలల్లో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. గణేష్ చౌక్ లో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలకు అందుతున్న సదుపాయాలు,రక్షణ చర్యలు గురించి ఆయన ఆరా తీశారు. సదుపాయాలు బాగున్నాయని, భోజనం కూడా బాగుంటోందని, పాలు,గుడ్డు ఇస్తున్నారని, రక్షణ చర్యలు కూడా చేపట్టారని, తామంతా నిశ్చింతగా ఉన్నామని బాలికలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో ఆనందంగా చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఈ హాస్టల్ లో ఉన్న 20 మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండేవని 100 మంది బాలికలు ఉంటే కేవలం రెండు మాత్రమే పని చేసేవని ఆయన అన్నారు. బాలికలు విద్యాలయాలకు వెళ్ళడానికి తెల్లవారుజామున లేచి తయారవ్వాల్సివచ్చేదని ఆయన గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే సీఎస్సార్ నిధులతో వసతి గృహంలో మరుగుదొడ్లు బాగు చేయించి అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అలాగే వై.జంక్షన్ వద్ద ఉన్న బాలుర వసతి గృహంలో కూడా మరుగుదొడ్లు బాగుచేయించామని, అదనంగా మరుగుదొడ్లు కట్టించామని,30 మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉన్న ఎస్టీ వసతి గృహంలో కూడా సీఎస్సార్ నిధులతో సదుపాయాలు కల్పించామని ఆయన వివరించారు. ఇక్కడ రంపచోడవరం,మారేడుమిల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ 15 నెలల్లో పేపరుమిల్లు తదితర వాటినుంచి రూ.86 లక్షల సీఎస్సార్ నిధులతో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రైతు బజారు వెనుక కొందరు ఆకతాయిలు మద్యం,మాదక ద్రవ్యాలు సేవించడం తమ దృష్టికి వచ్చిందని, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టామని,స్థానిక వ్యాపారులు ఈ బాధ్యత తీసుకోవాలని సూచించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఆకతాయిల తీరు మారకపోతే వారిని జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## నేటి నుంచి వాడపల్లి వెంకన్న
## 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ఆత్రేయపురం, అక్టోబర్9 (తెలుగురాష్ట్రం విలేకరి):** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం 13వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగే వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 11, 18వ తేదీలు శనివారం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందని ఆయా రోజుల్లో లక్ష లడ్డూలను సిద్ధం చేస్తున్నామని డీసీ తెలిపారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనలతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని చెప్పారు. ఈ నెల 10వ తేదీ శేష వాహన సేవ, 11వ తేదీ హంస వాహన సేవ, 12వ తేదీ హనుమద్వాహన సేవ, 13వ తేదీ సింహ వాహన సేవ, 14వ తేదీ గరుడ వాహన సేవ, 15వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ, 16వ తేదీ రాజాధిరాజా అలంకరణతో గజవాహన సేవ, 17వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహన సేవ, సాయంత్రం అశ్వవాహన సేవ, 18వ తేదీ చివరి రోజు చక్రస్నానం కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువ సమయం నిరీక్షించకుండా శీఘ్ర దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని రంగు రంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. ఇదిలా ఉంటే బ్రహ్మోత్సవాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బస్సులు నడుపుతామని ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్. కుమార్ తెలిపారు.





**ప్రముఖులకు ఆహ్వానాలు :**

వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు, డీసీ చక్రధరరావులు పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు అందజేసారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈఓ సేనా నాయక్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ తదితరులకు ఆహ్వానాలు అందజేసారు.

**ప్రతి గ్రామం నుంచి బస్సులు ఏర్పాటు : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. విశేష సంఖ్యలో తరలివచ్చే భక్తజనానికి స్వామివారి దర్శనం సులభతరంగా ఉండేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు. తాగునీరు, అన్న ప్రసాదం అందరికీ అందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కంటే విశేష సంఖ్యలో ఈ సంవత్సరం భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందన్నారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుంటూ అశేష సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు గ్రామాల్లో బస్సులు బయలుదేరి వాడపల్లి తరలి వస్తాయన్నారు. తిరిగి రాత్రి 8 గంటలకు ఈ బస్సులు వాడపల్లి నుంచి బయలుదేరుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ఏ విధంగా అయితే బ్రహ్మోత్సవాలు వాహన సేవలు నిర్వహిస్తారో అదేవిధంగా వాడపల్లిలో సైతం వాహన సేవలు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారని అక్కడికి వెళ్లి దర్శించుకోలేని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని భక్తులు ప్రజలు వాడపల్లి తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఎక్కడెక్కడ నుంచో తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## అభివృద్ధి పేరుతో
# నిధులు దోచేస్తున్నారు
### -టీ కే విశ్వేశ్వర్ రెడ్డి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 9(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాజమండ్రి నగరపాలకసంస్థకు మేయర్, కార్పొరేటర్లు ఎలాగు లేరని, గత కొన్ని నెలలుగా కమీషనర్‌ను కూడా నియమించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఉన్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో టీకే మాట్లాడుతూ తల్లీ, తండ్రి లేని అనాథ పిల్లగా కార్పొరేషన్‌ను తయారు చేసారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాలు జరుగుతాయని, 1500 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేసేస్తామని చెప్పిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రివర్ ఫ్రంట్ పేరుతో ఏదో చేద్దామని ఉత్సాహం చూపించారని ఆ తరువాత ఆయన కూడా మిన్నకుండిపోయారని విమర్శించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి కనీసం విసి, రిజిస్ట్రార్‌ను నియమించి అడ్మిషన్లు కూడా ప్రారంభించలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఇలా ఉంటే పుష్కరాలు జరిగినట్టేనని వ్యాఖ్యానించారు. అసలు ఎంపీ పురంధరేశ్వరిని ఎందుకు గెలిపించారో ప్రజలకే అర్థం కాని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

## ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కం సేల్
# కార్యక్రమాలు నిర్వహించాలి
### అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం



**ఏలూరు అక్టోబర్ 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** జిల్లాలో జీఎస్టీ 2. %ఉ% లో భాగంగా ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కం సేల్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సూపర్ జీఎస్టీ ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై కలెక్టరేట్ నుండి గురువారం రాత్రి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ 2. %ఉ% లో నిత్యావసర వస్తువులతోపాటు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా భారీగా తగ్గాయన్నారు. జీఎస్టీ ఫలాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లేందుకు గాను జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో శుక్రవారం ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ కం సేల్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆ ప్రాంత ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రధాన కూడలి ప్రదేశాలలో కార్యక్రమాలు నిర్వహించాలని, జీఎస్టీ 2.%ఉ% ద్వారా ఏ వస్తువులపై ఏ మేర జీఎస్టీ తగ్గిందో వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆ ప్రాంతంలోని ప్రజలకు అందించాలన్నారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబందించిన వివరాలు ఫొటోలతో సహా జీఎస్టీ వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, పురపాలక సంఘాల కమిషనర్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
అక్టోబర్ 10,
శుక్రవారం 2025


# ఆ ఇద్దరూ ఆడతారు..

## తుది జట్టులో మార్పులు ఉండవు: భారత కోచ్

దిల్లీ మైదానం వేదికగా శుక్రవారం నుంచి వెస్టిండీస్‌తో భారత్ (%×చీణ జం ఔ×%) రెండో టెస్టు ఆడనుంది. తొలి మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన టీమ్‌ఇండియా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసేందుకు సిద్ధమైంది. అయితే, వర్క్‌లోడ్ కారణంగా జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇస్తారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈ టెస్టు ముగిసిన కొన్ని రోజులకే ఆసీస్ పర్యటన ఉంది. అయితే, తుది జట్టు విషయంలో ఏ మార్పులు ఉండవని భారత అసిస్టెంట్ కోచ్ రైన్ టెన్ దస్కతే స్పష్టంచేశాడు. బ్యాటింగ్‌తో పాటు స్పిన్‌కు పిచ్ అనుకూలించే అవకాశం ఉందని తెలిపాడు.



**దిల్లీలో పరుగుల పిచ్**

"మేం కాంబినేషన్‌ను మార్చే అవకాశం లేదని చెబుతా. మాకు సుదీర్ఘ లక్ష్యాలు చాలా ఉన్నాయి. అందులోనూ స్వల్పకాలిక లక్ష్యాలు కూడా ఇమిడి ఉంటాయి. టీమ్‌ఇండియా కోసం మంచి సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌ను మెరుగుపర్చేందుకు చూస్తున్నాం. విదేశాలకు వెళ్లినప్పుడు చాలా ప్రయోజనం ఉంటుంది. గాయం నుంచి కోలుకొని వచ్చిన నితీశ్ కుమార్‌ను గత మ్యాచ్‌లో ఆడించాం. కానీ, అతడు గొప్పగా ఏమీ కనిపించలేదు. అందుకే, ఎక్కువ ఓవర్లు బౌలింగ్ వేయించలేదు. రెండో టెస్టులోనూ అతడికి అవకాశం ఇవ్వాలనుకుంటున్నాం. ఇదొక మంచి ఛాన్స్ అవుతుంది. మంచి సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అవుతాడని భావిస్తున్నాం. గత ఆసీస్ పర్యటనలో నితీశ్ అద్భుత ప్రదర్శన చేశాడు.

బౌలర్ మాత్రమే కాకుండా మంచి బ్యాటర్ కూడానూ. అందుకే, రెండో టెస్టులోనూ మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించాం జస్‌ప్రీత్ బుమ్రా విషయంలోనూ ఏ మార్పూ లేదు. అతడూ రెండో టెస్టులో ఆడే అవకాశాలే ఎక్కువ" అని దస్కతే వెల్లడించాడు.

## ఆ అనుభవం మాకు కావాలి..

## రోహిత్‌లా ప్రశాంతంగా ఉంటా: కెప్టెన్ గిల్

**భారత క్రికెట్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్ శర్మ స్నేహపూర్వక వాతావరణం సృష్టించాడని.. తానూ అదే కొనసాగిస్తానని వన్డే సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ వ్యాఖ్యానించాడు. శుక్రవారం వెస్టిండీస్‌తో రెండో టెస్టు నేపథ్యంలో గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా వన్డే సారథ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19నుంచి వన్డే సిరీస్ మొదలవనుంది.**

**జడ్డూ - కుల్‌దీప్ ఎఫెక్ట్..**

**లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్‌పై విండీస్ కసరత్తు!**



"రోహిత్ శర్మ చాలా ప్రశాంతంగా ఉంటాడు. అతడు సారథిగా ఉంటూ జట్టులో నెలకొల్పిన స్నేహపూరిత వాతావరణాన్ని సారథిగా నేనూ కొనసాగిస్తా. చాలామంది బయట నుంచి రకరకాల మాటలు అంటుంటారు. రోహిత్, విరాట్ ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. వారిద్దరి భవితవ్యంపై ఊహాగానాలు వస్తున్నాయి. టీమ్‌ఇండియా కోసం ఎన్నో మ్యాచులు గెలిపించారు. వీరిద్దరూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు. జట్టుకు వారు చాలా అవసరం. వచ్చే వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా వారి సన్నద్ధత జరుగుతోంది" అని గిల్ వ్యాఖ్యానించాడు.

**ప్రతి మ్యాచ్‌లోనూ గెలిచేందుకు..**

మున్ముందు మూడు ఫార్మాట్లలోనూ గిల్‌కే సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉంది. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. "భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం. నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అయితే, నేనెప్పుడూ వర్తమానంలో ఉండేందుకే ఇష్టపడతా. అలాగే గతంలో ఏం సాధించాననేది అప్రస్తుతం. ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతోనే ముందుకుసాగుతాం. రాబోయే కొన్ని నెలలు మాకు చాలా ముఖ్యం" అని గిల్ తెలిపాడు.

# నా అవసరం ఉందనుకోవాలి..

## మార్పును ఎవరైనా అంగీకరించాల్సిందే : షమీ

భారత సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ కెరీర్ ఇప్పుడు డోలాయమానంలో పడింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఫిట్‌నెస్ సమస్యను ఎదుర్కొన్న అతడు జట్టుకు దూరమయ్యాడు. ఇటీవల దేశవాళీలో ఆడి తన అదృష్టాన్ని పరీక్షించుకొన్నాడు. కానీ, ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక అవుతాడని చాలామంది ఊహించారు. బీసీసీఐ సెలక్షన్ కమిటీ మాత్రం అవకాశం కల్పించలేదు. దీంతో అతడి కెరీర్ దాదాపు ముగిసినట్లేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. షమీ మాత్రం రంజీల్లో ఆడి మళ్లీ జాతీయజట్టులోకి వస్తానని దీమా వ్యక్తంచేశాడు. ఎందుకు ఎంపిక కాలేదని తన సమాధానం కోసం చాలామంది ఎదురుచూస్తున్నారని షమీ వ్యాఖ్యానించాడు.



"నాపై సోషల్ మీడియాలో రూమర్లు, మీమ్స్ చాలా వచ్చాయి. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక కాకపోవడంపై నా అభిప్రాయం చెప్పాలని అభిమానులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఒక్క మాట చెబుతున్నా. జట్టుకు ఎంపిక చేయడమనేది నా చేతుల్లో ఉండదు. అది సెలక్షన్ కమిటీ బాధ్యత. కోచ్, కెప్టెన్‌కు నా అవసరం ఉందనిపించాలి. వారే నన్ను ఎంపిక చేయాలి. ఇంకాస్త సమయం కావాలని వారు భావిస్తే.. అందుకోసం నేను సన్నద్ధంగానే ఉంటా" అని షమీ తెలిపాడు.

**ఫిట్‌నెస్ బాగుంది..**

ఆస్ట్రేలియాతో సిరీస్‌లకు జట్టును ప్రకటించేటప్పుడు సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్‌కు ఓ ప్రశ్న ఎదురైంది. షమీ 'ఫిట్‌నెస్' ఎలా ఉందని ప్రశ్నించగా.. తమకు సరైన సమాచారం లేదంటూ వ్యాఖ్యానించాడు. ఆ వ్యాఖ్యలపై షమీ స్పందిస్తూ " నా ఫిట్‌సెస్ చాలా బాగుంది. మైదానానికి దూరంగా ఉన్నప్పుడు మనకు మనమే స్ఫూర్తి పొందాలి. నేను దులీప్ ట్రోఫీలో ఆడా. చాలా సౌకర్యంగా అనిపించింది. బౌలింగ్ లయ కూడా బాగుంది. దాదాపు 35 ఓవర్లపాటు బౌలింగ్ చేశా. నాకెక్కడా సమస్యగా అనిపించలేదు" అని షమీ వెల్లడించాడు.

**మనం అంగీకరించాల్సిందే..**

"మీరు నన్ను అడిగిన ప్రశ్నకు చాలా మీమ్స్ వచ్చాయి. ఇందులో నాకెలాంటి అభ్యంతరం, పొరపాటు కనిపించలేదు. బీసీసీఐ, సెలక్టర్లు, కోచ్‌లు తీసుకున్న నిర్ణయం. శుభ్‌మన్ ఇప్పటికే ఇంగ్లాండ్ పర్యటనలో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను నడిపిస్తున్నాడు. అతడికి మంచి అనుభవం ఉంది. ఎవరో ఒకరికి బాధ్యతలు అప్పగించాల్సిందే. బీసీసీఐ శుభ్‌మన్ గిల్‌కు ఇచ్చింది. మనమంతా దానిని అంగీకరించాల్సిందే. కెప్టెన్సీ విషయంలో అనవసరమైన ప్రశ్నలు వేయక్కర్లేదు. ఇదేమీ మన చేతుల్లో ఉండదు. ఇవాళ ఒకరు ఉంటారు.. రేపు మరొకరు. ఇదంతా సహజంగా జరిగే ప్రక్రియ" అని షమీ తెలిపాడు.

## ఆసియా క్రికెట్ చరిత్రలోనే

## తొలి బౌలర్‌గా రషీద్ ఖాన్ రికార్డు



భారత క్రికెట్ అభిమానులకూ సుపరిచితుడు రషీద్ ఖాన్ అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. అఫ్గానిస్థాన్‌కు చెందిన ఈ బౌలర్ ఆసియా క్రికెట్ చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు. ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనత అది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా నిలిచాడు. ఇంతకీ అదేంటంటే?

తాజాగా బంగ్లాదేశ్‌తో అఫ్గానిస్థాన్ వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి వన్డేలో అఫ్గాన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీశాడు. దీంతో వన్డే ఫార్మాట్‌లో 200o వికెట్లు తీసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా నిలిచాడు. కేవలం 115 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అతడి తర్వాత మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఆసియా క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ నమోదుచేయని ఓ ఘనతను రషీద్ సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20లు. ఈ ఫార్మాట్లలో 200o వికెట్లు, 150o వికెట్లు తీసిన ఏకైక బౌలర్ రషీద్ ఖాన్. ఇటు ఐపీఎల్‌లోనూ 150o వికెట్లు పడగొట్టడం గమనార్హం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు.

**బంగ్లాపై అద్భుత విజయం..**

అబుదాబీ వేదికగా అఫ్గానిస్థాన్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి వన్డే జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 48.5 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ (60), తౌహిద్ హృదోయ్ (56) హాఫ్ సెంచరీలు చేశారు. రషీద్ 3, అజ్మతుల్లా 3, ఘజన్‌ఫర్ 2, ఖరోటె 1 వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఓపెనర్ రహ్మతుల్లా గుర్బాజ్ (50), రహ్మత్ షా (50) అర్ధశతకాలతోపాటు అజ్మతుల్లా ఒమర్జాయ్ (40), హష్మతుల్లా షాహిది (33లి) రాణించారు. దీంతో 47.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయిన అఫ్గాన్ 226 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో అఫ్గాన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## జడ్డూ - కుల్‌దీప్ ఎఫెక్ట్..

## లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్‌పై విండీస్ కసరత్తు!





**దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో భారత్ రెండో టెస్టు ఆడేందుకు సిద్ధమవుతోంది. శుక్రవారం నుంచి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే మొదటి టెస్టులో ఘన విజయంతో 1-0 ఆధిక్యంలో టీమ్‌ఇండియా కొనసాగుతోంది. దీంతో సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే వెస్టిండీస్‌కు ఈ మ్యాచ్‌లో విజయం అత్యంత అవసరం. ఇప్పుడు ఉన్న జట్టు పరిస్థితిని బట్టి గెలవడం చాలా కష్టమే. తొలి టెస్టులో భారత స్పిన్‌ను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బందిపడి తక్కువ స్కోరుకే కుప్పకూలింది. ఇన్నింగ్స్ తేడాతో ఓటమిని చవిచూసింది.**

రెండో టెస్టులోనైనా విండీస్ కనీసం పోటీ ఇవ్వాలంటే బ్యాటింగ్ విభాగం రాణించడం అత్యంత కీలకం. అలా జరగాలంటే భారత స్పిన్ ఎటాక్‌ను సమర్థంగా ఎదుర్కోవాల్సి ఉంది. అందుకే, ఇప్పుడు స్పిన్ ఆడటంపై దృష్టిసారించింది. మరీ ముఖ్యంగా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లను ఎదుర్కోవడంపై విండీస్ భారీగా కసరత్తే చేసిందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఆ జట్టులోని ఎడమ చేతివాటం స్పిన్నర్లు జోమెల్ వారికన్, ఖారీ పియరీతో ఎక్కువగా బంతులు వేయించడం గమనార్హం. తమ జట్టు బ్యాటర్లను తరచూ రొటేట్ చేస్తూ ఆడించారు.

**ఆ ఇద్దరితోనే ప్రమాదం..**

తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో బుమ్రా 3, సిరాజ్ 4, కుల్‌దీప్ 2, సుందర్ 1 వికెట్ తీశారు. రవీంద్రజడేజా కేవలం మూడు ఓవర్లు మాత్రమే సంధించాడు. తీరా, రెండో ఇన్నింగ్స్‌కు వచ్చేసరికి పరిస్థితులు వేగంగా మారిపోయాయి. పది వికెట్లలో ఏడింటిని స్పిన్నర్లే పడగొట్టారు. మరో మూడు వికెట్లను సిరాజ్ తీశాడు. జడేజా (4/54) దెబ్బకు విండీస్ బ్యాటర్లు విలవిల్లాడిపోయారు. కుల్‌దీప్ రెండు వికెట్లు, సుందర్ ఒకటి పడగొట్టాడు. మొత్తం 20 వికెట్లలో సగం స్పిన్నర్లు తీయగా.. మరో సగం పేసర్ల ఖాతాలో పడ్డాయి. అయితే, దిల్లీ పిచ్ ఇటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటూనే.. స్పిన్నర్లకు సహకరిస్తుందనేది పిచ్ రిపోర్ట్. దీంతో కుల్‌దీప్, రవీంద్ర జడేజా మరింత ప్రమాదకరంగా మారే అవకాశం లేకపోలేదు. దీంతో వారిని ఎదుర్కోవాలంటే విండీస్ ముందున్న ప్రత్యామ్నాయం 'లెఫ్ట్ ఆర్మ్' స్పిన్నర్లతో బ్యాటర్లకు ఎక్కువ ప్రాక్టీస్ చేయించడమే.

**అక్షర్ వస్తే ఇంకా కష్టమే..**

ఇప్పటికే తుది జట్టులో ముగ్గురు స్పిన్నర్లు ఉన్నారు. ఒకవేళ నాలుగో స్పిన్నర్‌ను తీసుకోవాలంటే మాత్రం ఇక అక్షర్ పటేల్ అవుతాడు. అతడు కూడా ఎడమచేతివాటం స్పిన్నరే. ఫ్లైటెడ్ డెలివరీలతో ప్రత్యర్థిని ఇబ్బందిపెడతాడు. బ్యాటింగ్ కూడా చేయగలగడం అతడికి సానుకూలాంశం. అప్పుడు పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిని పక్కనపెట్టాల్సి ఉంటుంది. ఇప్పటికైతే తుది జట్టు విషయంలో తాము ఎలాంటి మార్పులు చేయడం లేదని అసిస్టెంట్ కోచ్ దస్కతే వెల్లడించిన సంగతి తెలిసిందే.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# అనుకోకుండానే వచ్చా.. ఇక్కడే నిలిచా.. నయనతార

**సినీ రంగంలో 22 ఏళ్లు పూర్తి చేసుకున్న నయనతార**
**సోషల్ మీడియాలో భావోద్వేగభరితమైన పోస్ట్**
**తన ప్రపంచం ఇదేనని ఊహించలేదన్న నయన్**



లేడీ సూపర్‌స్టార్ నయనతార సినీ రంగ ప్రవేశం చేసి 22 సంవత్సరాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తొలిసారి కెమెరా ముందుకు వచ్చి 22 ఏళ్లు గడిచిందని నయనతార తన పోస్టులో పేర్కొన్నారు. "అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. సినిమాలే నా ప్రపంచం అవుతాయని అస్సలు ఊహించలేదు. కానీ ఇక్కడి ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్ నన్ను నిలబెట్టాయి, ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేనేంటో తెలుసుకునేలా చేశాయి" అని ఆమె రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో 'చంద్రముఖి' సినిమాతో పరిచయమైన నయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'మీసాల పిల్లా' పాట సోషల్ మీడియాలో, రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.

# నవంబర్ 6న వృషభ




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటించి కొత్త సినిమా 'వృషభ' నవంబర్ ఆరోతేదీన విడుదల కానుంది. ఇప్పటికే ఈ ఏడాది ఎల్2 ఎంపురాన్, తుడరుమ్, కన్నప్ప, హృదయపూర్వం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన లల్లెట్టన్ తాజాగా మరో సినిమాను ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'వృషభ'. నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్.వ్యాస్, ప్రవీర్‌సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మోహన్‌లాల్ యోధుడి పాత్రలో కొత్త పోస్టర్‌లో కనిపించారు.

# పాటల చిత్రీకరణలో 'పెద్ది'




రామ్‌చరణ్, జాన్వీకపూర్ జోడీగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'పెద్ది'. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ మహారాష్ట్రలోని పూణేలో జరుగుతోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. గురువారం నుంచి ప్రారంభమైన షెడ్యూల్‌లో రామ్‌చరణ్, జాన్వీ కపూర్‌పై పాటను చిత్రీకరిస్తున్నారు. దీని కోసం ఏఆర్ రెహమాన్ పాటను కంపోజ్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉండనుందని చిత్ర యూనిట్ తెలిపింది. చిత్రీకరణతోపాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా కృషిచేస్తున్నామని చిత్రయూనిట్ తెలిపింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాకు తగ్గట్టుగా రామ్‌చరణ్ తన రూపాన్ని మార్చుకున్నారు. కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా పాన్ ఇండియాస్థాయిలో విడుదల కానుంది. రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సానా, నిర్మాత వెంకట సతీష్ కిలారు, డిఓపి ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్ అవినాష్ కొల్లా, ఎడిటర్ నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వి.వై.ప్రవీణ్‌కుమార్.

# పూరీ చిత్రానికి 'అర్జున్ రెడ్డి' సంగీత దర్శకుడు



పూరీ జగన్నాథ్, విజరు సేతుపతి కాంబోలో రాబోతున్న చిత్రంలో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ భాగం అయ్యారు. పూరిసేతుపతి బృందంలోకి జాతీయ అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్‌ను స్వాగతిస్తూ 'బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు.. అతని సంగీతం మాటల కంటే బిగ్గరగా మాట్లాడుతుంది' అనే క్యాప్షన్ ఇచ్చి చిత్రబృందం ఓ ఫొటో షేర్ చేసింది. ఈ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. విజరు కుమార్, వీటీవి గణేష్, టబు, రాధికా ఆప్టే కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమాను పూరి కనెక్ట్స్‌తో పాటు జెబి మోషన్ పిక్చర్స్ బ్యానర్స్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, నారాయణ రావు నిర్మిస్తున్నారు.

# "హైవాన్" ఒక గ్రేట్ జర్నీ : అక్షయ్ కుమార్



అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన ప్రధాన పాత్రల్లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ రూపొందిస్తున్న సినిమా "హైవాన్". సరికొత్త థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీతో ఫస్ట్ టైమ్ నెగిటివ్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు అక్షయ్ కుమార్. తాజాగా "హైవాన్" సినిమా లాస్ట్ షెడ్యూల్ షఉటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు అక్షయ్ కుమార్. ఈ వీడియోలో అక్షయ్ కుమార్ స్పందిస్తూ %-% "హైవాన్" మూవీతో ఒక గ్రేట్ జర్నీ చేస్తున్నా. ఈ చిత్రంలో నటిస్తున్న క్యారెక్టర్ అనేక అంశాల్లో నన్ను ఆశ్చర్యపరుస్తోంది. ఇలాంటి రోల్ లో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ ప్రియదర్శన్ కు థ్యాంక్స్. ఆయన మూవీ సెట్ లో ఉంటే ఇంట్లో ఉన్న ఫీల్ కలుగుతుంది. సైఫ్ తో కలిసి నటించడాన్ని ఎంజాయ్ చేస్తున్నా. అంటూ పేర్కొన్నారు. హైవాన్ మూవీతో అక్షయ్ కుమార్, సైఫ్ అలీఖాన్ 17 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తున్నారు. హైవాన్ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు నిర్మాతలు వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయ్ ఫెన్.

# ఆకట్టుకునేలా 'డ్యూడ్' ట్రైలర్




లవ్ టుడే, డ్రాగన్ లాంటి డబ్బింగ్ సినిమాలతో తెలుగులోనూ హిట్స్ కొట్టిన తమిళ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్. ఇప్పుడు 'డ్యూడ్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు కథానాయిక. కీర్తిశ్వరన్ దర్శకుడు. దీపావళి కానుకగా ఈనెల 17న మూవీ థియేటర్లలోకి రానుంది. విడుదల చేసిన ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. కామెడీతో పాటు ఎమోషన్స్ కూడా చూపించబోతున్నారనే విషయాన్ని ట్రైలర్‌తో చెప్పకనే చెప్పారు. ప్రదీప్-మమిత ప్రేమించుకుంటారు. కానీ పెళ్లి అనేసరికి మమిత నో చెప్పేస్తుంది. తర్వాత ప్రదీప్..నేహాశెట్టితో ప్రేమలో పడతాడు. తర్వాత ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. సాయి అభ్యంకర్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. 'డ్యూడ్'తో పాటు దీపావళికి తెలుగులో మిత్రమండలి, తెలుసు కదా, కె ర్యాంప్ మూవీస్ వస్తున్నాయి.

# "దక్కన్ సర్కార్" సినిమా పోస్టర్ విడుదల



తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ రచయిత కళా శ్రీనివాస్ ప్రతిష్టత్మాకంగా నిర్మించిన "దక్కన్ సర్కార్" సినిమా పోస్టర్‌ను లేడి సూపర్ స్టార్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి, కళాకారుల జేఏసీ అధ్యక్షుడు మురళీధర్ దేశ్ పాండే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయశాంతి గారు మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాలతో సంబంధం ఉన్న రచయిత, ప్రజాకళాకారుడు కళా శ్రీనివాస్ నిర్మిస్తున్న దక్కన్ సర్కార్ సినిమా ప్రజల్లోకి వెళ్లాలని, చిత్ర విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సినిమా అప్డేట్స్ చూస్తే ఈ సినిమా విజయవంతం అవుతుందని 100 మంది ఆర్టిస్టులు, 50 మంది టెక్నిషియన్ల కృషి ఈ సినిమాకు ఉందని.. తెలంగాణ ప్రాంతం నుండి ఇలాంటి మరిన్ని చిత్రాలు రావాలని కోరారు. మురళీధర్ దేశ్ పాండే మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వానికి అద్దం పట్టే ఇలాంటి సినిమాల నిర్మాణం జరగాలని..ప్రభుత్వం తెలంగాణ సినిమాలను, కళాకారులను ప్రోత్సహించాలని కోరుతూ చిత్ర యూనిట్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో చిత్ర దర్శకుడు, నిర్మాత కళా శ్రీనివాస్, చిత్ర ప్రధాన నటుడు చాణక్య, నటి మౌనికవివిధ జిల్లాల నుండి వచ్చిన సుమారు 40 మంది కళాకారులు పాల్గొన్నారు.

# 18 భాషల్లో శోభిత 'చీకట్లో'



శోభిత దూళిపాళ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ వెబ్ మూవీ తెరకెక్కింది. సురేష్ ప్రొడక్షన్స్ ఈ సిరీస్‌ని నిర్మించింది. దీనికి యువ దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. 'చీకట్లో' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ వెబ్ మూవీని అమెజాన్ ప్రైమ్ వీడియోలో 18 భారతీయ భాషల్లో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. ఒక వెబ్ సిరీస్ ఇన్ని భాషల్లో డబ్ కావడం ఇదే మొదటిసారి. థ్రిల్లర్ జానర్‌లో రానున్న ఈ వెబ్ మూవీని నవంబర్‌లో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339